# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

సోమవారం 08-12 -2025 | సంపుటి: 27 సంచిక: 226

Monday 08- 12- 2025 | Vol.No 27 Issue No .226

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in



TELANGANA RISING GLOBAL SUMMIT

COME, JOIN THE RISE!



TELANGANA RISING GLOBAL SUMMIT

COME, JOIN THE RISE!




# ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ లైబ్రరీస్" పై ఒకరోజు జాతీయ సెమినార్ జరిగింది

హైదరాబాద్ బ్యూరో డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం & హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ , తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ సహకారంతో, గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం & హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ క్యాంపస్‌లో "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ లైబ్రరీస్'' పై ఒకరోజు జాతీయ సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించామని ఈ జాతీయ సెమినార్ కన్వీనర్ డాక్టర్ యాదగిరి గారు తెలిపారు. డిజిటల్ యుగంలో లైబ్రరీల భవిష్యత్తు గురించి చర్చించడానికి ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత లైబ్రరీ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు మరియు విద్యార్థులను ఒకచోట చేర్చింది. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి హాజరై మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా గ్రంథాలయాల్లో సేవలు అందించాలని, తెలంగాణ ఉన్నత విద్యా శాఖ, మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా కరికులం మార్చాలని, దేవాలయంలో పూజారి లాగ గ్రంథాలయంలో గ్రంథపాలకులు అలాగ గ్రంథాలయాలను నిర్వహిస్తున్నారని, అన్ని కళాశాలల గ్రంథాలయాల్లో సమాచార సేవలు గ్రంథపాలకుల ద్వారానే సాధ్యమని తెలిపారు. ఈ జాతీయ సెమినార్ బాలకిష్ట రెడ్డి గారితో సహా విశిష్ట అతిథుల సమక్షంలో ఈ సెమినార్ ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి (TGCHE) చైర్మన్. తన స్ఫూర్తిదాయ కమైన ప్రసంగంలో, ప్రొఫెసర్ . బాలకిష్ట రెడ్డి ఉద్భవిస్తున్న ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా విద్యా వ్యవస్థను మార్చడం యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపారు. లైబ్రరీలు విద్యా సంస్థల గుండె అని ఆయన నొక్కిచెప్పారు మరియు వాటిని అభ్యాస దేవాలయాలుగా అభివర్ణించారు. ఖచ్చితమైన మరియు నవీకరించబడిన సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజాన్ని మేల్కొల్పడంలో, ప్రేరేపించడంలో,సాధికారపరచడంలో లైబ్రేరియన్లు కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన సేవలందించడానికి



లైబ్రరీలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఏకీకృతం చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం & హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ స్వాగత ప్రసంగం చేస్తూ, పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాల యాలు మరియు ప్రజా గ్రంథాలయాలు వంటి అన్ని స్థాయిలలో లైబ్రేరియన్ల కీలక పాత్రను నొక్కి చెప్పారు. పఠన అలవాట్లు, విమర్శనాత్మక ఆలోచన మరియు డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడం ద్వారా లైబ్రేరియన్లు సమాచారం ఉన్న పౌరులను రూపొందించడంలో సహాయపడతారని ఆయన పేర్కొన్నారు. విద్యావంతులైన, జ్ఞానవంతమైన మరియు ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడంలో లైబ్రేరియన్లు ముఖ్యమైన భాగస్వాములు అని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్య వక్తగా మరియు గౌరవ అతిథిగా పనిచేసిన బెంగళూరులోని ఇన్ఫర్మేటిక్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఎన్.వి. సత్యనారాయణ, లైబ్రరీ సేవలపై అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ప్రభావంపై నిపుణుల అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన ముఖ్య ప్రసంగం డిజిటల్ పరివర్తన, డేటా ఆధారిత సేవలు మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సంస్థలకు అవసరమైన వినూత్న లైబ్రరీ పద్ధతులను నొక్కి చెప్పింది. తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్. లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిని సత్కరించారు మరియు తెలంగాణలో ఉన్నత విద్యను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయ అభివృద్ధి, పఠన సంస్కృతి మరియు వృత్తిపరమైన సాధికారతను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం యొక్క నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ సదస్సులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ డిప్యూటీ లైబ్రేరియన్ శ్రీ ఇరన్న షెట్టర్‌బీ ఇంగ్లీష్ మరియు ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హైదరాబాద్ లైబ్రేరియన్ డాక్టర్ క్షేమ ప్రకాష్‌బీ మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం I/c యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ A. S. చక్రవర్తి వంటి ప్రముఖ వక్తలు ప్రసంగించిన సుసంపన్నమైన సాంకేతిక సెషన్‌లు ఉన్నాయి. ఆధునిక గ్రంథాలయాలలో సాంకేతిక ధోరణులు మరియు వాటి అనువర్తనంపై దృష్టి సారించి ఆలోచింపజేసే ప్యానెల్ చర్చ జరిగింది. ఈ సెమినార్ లో వంద మందికి పైగా గ్రంథాలయ నిపుణులు, అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు మరియు గ్రంథాలయ శాస్త్ర విద్యార్థిని, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు, ఇది ఉత్పాదక మరియు విద్యాపరంగా ఆకర్షణీయమైన కార్యక్రమంగా మారింది. కార్యక్రమం ముగింపు సెషన్ మరియు సర్టిఫికెట్ పంపిణీతో ముగిసింది. జాతీయ సెమినార్ కన్వీనర్ డాక్టర్ N. యాదగిరి, లైబ్రేరియన్ ధన్యవాదాలు తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం & హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ , తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ నిర్వాహకులు సెమినార్ యొక్క గొప్ప విజయానికి దోహదపడిన అన్ని ప్రముఖులు, వక్తలు, పాల్గొన్నవారు మరియు స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు.


## దివ్యాంగులకు మద్దతునిచ్చిన ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ

### - సీఆర్ పీఎఫ్ గ్రూప్ సెంటర్‌కు వీల్‌చైర్ల పంపిణీ



హైదరాబాద్, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర) : రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా(ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ), నేషనల్ సెంటర్ ఫర్ దివ్యాంగ్ ఎంపవర్‌మెంట్(ఎన్.సీ.డీ.ఈ)లో పారా స్పోర్ట్ అవకాశాలను మెరుగు పరచడం, దివ్యాంగ్ సిబ్బందికి మొబిలిటీ యాక్సెస్‌ను మెరుగు పరచడం లక్ష్యంగా కొత్త కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) చొరవను ప్రారంభించినట్లు ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ సెక్యూరిటీ హెడ్ బిను నాయర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇండియా కేర్స్ ఫౌండేషన్ సహకారంతో అమలు చేయబడిన ఈ ప్రాజెక్ట్, 5 స్పోర్ట్స్ వీల్‌చైర్లు, వీల్‌చైర్ యాక్సెసిబుల్ బస్సుతో సహా 20 కస్టమైజ్డ్ మొబైల్ వీల్‌చైర్‌లను సికింద్రాబాద్‌లోని సీఆర్ పీఎఫ్ గ్రూప్ సెంటర్‌కు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ హ్యాండోవర్ వేడుకను సీఆర్ పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జి.పి.సింగ్, దివ్యాంగ్ సిబ్బంది తరపున అధికారికంగా పరికరాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సాన్ ఇంజనీరింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకిరా హంజావా, ఆర్.ఎన్.టీ.బీ.సీ.ఐ నుండి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ సెక్యూరిటీ హెడ్ బిను నాయర్, సీఆర్ పీఎఫ్ నుండి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ ఫైనల్లో హైదరాబాద్ రాయల్స్




హైదరాబాద్, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ పికిల్‌బాల్ లీగ్(ఐబీపీఎల్)లో హైదరాబాద్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. క్వాలిఫైయర్-1లో 4-2 సెట్ల తేడాతో పటిష్టమైన చెన్నై సూపర్ వారియర్స్ జట్టుపై సంచలన విజయం సాధించి నేరుగా గ్రాండ్ ఫైనల్‌లో అడుగుపెట్టిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. తొలుత చెన్నై సూపర్ వారియర్స్ 2-0 ఆధిక్యంలో దూసుకెళ్లింది. చెన్నై స్టార్ ప్లేయర్ మిచ్ హార్గ్రీవ్స్ పురుషుల సింగిల్స్‌లో 15-11తో విజయం సాధించడమే కాకుండా, హర్ష్ మెహతాతో కలిసి డబుల్స్‌లోనూ అదే స్కోరుతో గెలిచి జట్టుకు శుభారంభం అందించారు. అయితే 0-2తో వెనుకబడిన దశలో హైదరాబాద్ రాయల్స్ అద్భుతంగా పుంజుకుంది. మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్ క్రీడాకారిణి మేగన్ ఫడ్జ్ తన విశ్వరూపాన్ని చూపించింది. టోర్నీలో అప్పటివరకూ అజేయంగా ఉన్న చెన్నై క్రీడాకారిణి రూస్ వాన్ రీక్‌ను 15-13 తేడాతో ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విజయంతో ఊపు మీదకు వచ్చిన హైదరాబాద్, మహిళల డబుల్స్, నిర్ణయాత్మక గ్రాండ్ ర్యాలీలో 21-17తో చెన్నైని చిత్తు చేసి 4-2 తేడాతో ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. మరోవైపు ముంబై స్మాషర్స్ కూడా ఫైనల్ చేరింది. తొలుత ఎలిమినేటర్ లో లక్నో లియోపార్డ్స్‌ను 4-2 తేడాతో ఓడించి క్వాలిఫైయర్-2కు అర్హత సాధించింది. క్వాలిఫైయర్ 2 లో పటిష్టమైన చెన్నై సూపర్ వారియర్స్‌ను కూడా 4-2 తేడాతో ఓడించి ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఆదివారం ఫైనల్లో ముంబై స్మాషర్స్, హైదరాబాద్ రాయల్స్‌తో టైటిల్ కోసం తలపడింది.

# కోహెడ పంచాయతీ ఏకగ్రీవం

**బిజెపి నేత అమూల్య రాజశేఖర్ ఒక్కరే నామినేషన్**
**గ్రామానికి రూ.10 లక్షల నిధులిస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**
**బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన పీచుపల్లి ఏకగ్రీవ సర్పంచ్**
**త్వరలోనే పీచుపల్లి, కోహెడ గ్రామాలకు వస్తానని బండి సంజయ్ వెల్లడి**
**కేంద్ర నిధులతో ఆయా గ్రామాల అభివృద్ధి చేస్తానని హామీ**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందో ఆ గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుతో గ్రామస్తులంతా కలిసి బీజేపీ గ్రామ శాఖ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్ భార్య అమూల్య రాజశేఖర్ ను సర్పంచ్ గా ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. అమూల్య రాజశేఖర్ సైతం గ్రామాభివృద్ధి కోసం తన వంతుగా రూ.9 లక్షలు అందజేశారు. దీంతో అమూల్య రాజశేఖర్ మినహా ఇతరులెవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో కోహెడ్ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. మరో విషయం ఏమిటంటే....సరిగ్గా పక్షం రోజుల క్రితం అమూల్య రాజశేఖర్ ప్రసవించింది. అయినప్పటికీ గ్రామస్తుల సూచన మేరకు సర్పంచ్ గా నామినేషన్ వేశారు. సరిగ్గా మూడు రోజుల క్రితం అమూల్య ప్రసవించింది. గ్రామస్తులంతా కలిసి ఎన్నిక ఏకగ్రీవం చేయడంతో కొద్దిసేపటి క్రితం రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి కరీంనగర్ కు వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను శాలువా కప్పి సన్మానించిన బండి సంజయ్ కోహెడకు త్వరలోనే రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులను అందజేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు గన్నేరువరం మండలం పీచు పల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సామ రాజిరెడ్డి సైతం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ ను కలిసి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సామరాజిరెడ్డిని శాలువా కప్పి సన్మానించిన సంజయ్ ఇచ్చిన మాట మేరకు ప్రోత్సాహక నిధులను అంది స్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే కోహెడతోపాటు పీచుపల్లి గ్రామా ల్లో పర్యటించి అభివృద్ధి పనులు కూడా చేపడతానని హామీ ఇచ్చారు.

## ఘనంగా మల్లన్న జాతర...




బోధన్, డిసెంబర్07 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో మల్లన్న స్వామి జాతర ను కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జాము నుండి చుట్టు ప్రక్కన గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి విచ్చేసి పద్మావతి మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మల్లన్న దీవెనలు తమపై ఉండాలని కోరుకుంటూ గ్రామ మహిళలు బోనం నెత్తిన ఎత్తుకుని నృత్యాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్దలతో గుట్ట పై నున్న స్వామి వారికి బోనాలు సమర్పించారు. అనంతరం కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి


**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల



సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్ కు వివరించారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ...



బోధన్, డిసెంబర్07 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఆలయ అర్చకులు సంతోష్ శర్మ వేద మంత్రోచ్చరణల నడుమ ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుటుంబం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా పడి పూజ చేశారు. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, భజనలు చేస్తూ కీర్తనలు పాడారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ చేపట్టారు.

## ఉంగరం గుర్తు అభ్యర్థుల ప్రచారం ముమ్మరం...



బోధన్, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర) : స్థానిక సంస్థల ఎన్నికలు సమీ విస్తున్న తరుణంలో సాలూర గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రాకిన్వర్ సుజాత-రమేష్ దంపతులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వీరు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా, డబ్బు పంపిణీకి పూర్తిగా దూరంగా ఉంటూ ప్రజల మద్దతును కూడగట్టేందుకు కృషి చేస్తున్నారు. డబ్బు పంచకుండా, ప్రజల నమ్మకంపై గెలుపు సాధిస్తామని, ఎన్నికల్లో కేవలం ఆర్థిక బలంపైనే ఆధారపడాల్సిన అవసరం లేదని నిరూపించేందుకు వారు ఈ ప్రచారాన్ని ఒక ఆదర్శవంతమైన ఉద్యమంగా ముందుకు తీసుకుపోతున్నారు. మార్పును కోరుకునే యువ ఓటర్లు నిజాయితీతో కూడిన ప్రచారానికి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. ఉంగరం గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తున్నారు. ఈ ఎన్నికల పోరులో తమ పంథాలో విజయం సాధిస్తారో లేదోనని స్థానికులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు మాధవరావు**
**ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్**

గోదావరిఖని, డిసెంబర్-07(విజన్ ఆంధ్ర): గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ సమావేశానికి మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో ప్రెస్ క్లబ్ గత కార్యవర్గం చేసిన కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టిన చర్చలు, సమస్యలు, పరిష్కారాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునే ప్రక్రియను చేపట్టగా, సభ్యులంతా ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మాధవరావును, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్ ను, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ..ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం అన్ని విభాగాలతో సమన్వయం చేస్తాము. మీడియా ప్రతిష్ఠను పెంపొందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాలు ఏర్పాటుకు కృషి చేస్తాననీ అన్నారు. ప్రతినిధులకు అవసరమైన వనరుల కల్పన వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం శ్యామ్ మాట్లాడుతూ..జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పత్రికా స్వేచ్ఛ, భద్రత, ప్రాథమిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే చర్యలు తీసుకుంటాం. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తాం. మాజీ



అధ్యక్షుడు పూదరి కుమార్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఒక వేదిక మాత్రమే కాకుండా జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక అన్నారు. కొత్తగా ఎన్నుకున్న కార్యవర్గం సమర్థవంతంగా పనిచేస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడిగా తగరపు శంకర్, ఇజ్జి గిరి సమ్మయ్య, నిట్టూరు జీవన్ బాబు, సుధాకర్ రావు, కె. ఎస్.వాసు,, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి గా పైడాకుల బిక్షపతి, మామిడి కుమారస్వామి, మామిడి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యదర్శులుగా దయానంద్ గాంధీ, కోలేటి భాస్కర్ రాం శంకర్,రాందేని సదానందం,పి.కిశోర్ యాదవ్,మాటేటి శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, చింతిరెడ్డి,కొండార్ రెడ్డి,జి. రవీందర్,పూసాల శ్రీధర్,కె. మనోహర్ రెడ్డి,వడ్డెపల్లి దినేష్,తిరుపతి,బొల్లం మధుబాబు, మూల శంకర్ , వరుణ్, రంగు శ్రీనివాస్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని కొత్తగా ఏర్పడిన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులంతా చురుకైన పాత్ర పోషించి ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి దయాదీవెనలు భక్తులందరికీ కలగాలి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (విజన్ కొంపల్లి): మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా జరిగిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారి ఆలయ ప్రాంగణంలో భక్తుల నినాదాలు మారుమోగగా, ఎమ్మెల్యే స్వయంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, "అయ్యప్ప, మాట్లాడుతూ స్వామి దయా, దీవెనలు ప్రతి భక్తుడిపై ఎల్లప్పుడూ ఉండాలి అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఇంటా శాంతి – సౌభాగ్యాలు నిండాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి రోజు కోడి గుడ్డుతో ఆరోగ్య రక్షణ: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**నెక్ ఆధ్వర్యంలో జేపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద్, మర్రి రాజశేఖర్ రెడ్డి హరీష్ రావుతో కలిసి ప్రారంభం**

దుండిగల్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర)బీ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేడు నేషనల్ ఎగ్ కో -ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ,"పౌష్టికాహారం



సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం కోడి గుడ్డు. ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీ ఒక్కరూ రోజూ గుడ్డు తీసుకోవాలి," అని ప్రజలకు సందేశం అందించారు. అవసరమైన పోషకాలు సమతుల్యంగా అందించే గుడ్డు తీసుకోవడం వల్ల ప్రజారోగ్యంలో భారీగా మార్పులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు, నెక్ ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నాగరాజు ను నిలదీసిన ప్రజలు..

వర్ధన్నపేట.డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. శనివారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, నల్లబెల్లి, రాంధాన్ తండా సహా పలు గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను నిలదీశారు. యూరియా బస్తాలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ కోసం ప్రశ్నించారు. యూరియా బస్తాల కోసం లైన్లలో నిలబడి అవస్థలు పడ్డామని కేఆర్ నాగరాజుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక వైపు ఎమ్మెల్యే స్పీచ్ ఇస్తుండగా.. దాన్ని పట్టించు కోకుండా ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




సోమవారం 08-12 -2025
సంపుటి: 27 సంచిక: 226
Monday 08- 12- 2025
Vol.No 27 Issue No .226
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in



## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

- ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష
- డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్
- ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష
- మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు
- 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 7 : ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష

# నిన్నటి వరకు ఒక లెక్క... నేటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న సీఎం
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, డిసెంబర్ 7 : సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక



తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత

మిగతా 4లో..




## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు

- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డి
- హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్
- నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత
- కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ



మిగతా 4లో..

హైదరాబాద్, డిసెంబర్ 7 : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటున్నాం
- సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం
- రెండేళ్ల పాలనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 07: గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఏవర్గాన్ని విస్మరించకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా



నిలిచిందన్నారు. రెండేళ్ల పాలనకు ప్రజా ఆమోదం సంపూర్ణంగా ఉందని కంటోన్మెంట్ , జూబ్లీహిల్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఆదివారం నాడు తనను కలిసిన విలేకరులతో రెండేళ్ల పాలనపై ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెడుతున్నాం, రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. ధనిక రాష్ట్రాన్ని తమ స్వార్థపూరిత నిర్ణయాలతో పదేళ్లలో దివాలా తీయించి ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రాన్ని అప్పగిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రెండేళ్లలోనే సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన నాడు ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్ది దేశానికే

మిగతా 4లో..

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్ డిసెంబర్ 07: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన

మిగతా 4లో..



## సింహాద్రి అప్పన్న సేవలో విరాట్ కోహ్లీ.. ప్రత్యేక పూజలు


- విశాఖ సింహాచలం ఆలయాన్ని సందర్శించిన విరాట్ కోహ్లీ
- దక్షిణాఫ్రికాతో వన్డే విజయం తర్వాత స్వామివారి దర్శనం
- కోహ్లీకి ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు
- కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని ప్రత్యేక పూజలు



మిగతా 4లో..

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



అమరావతి డిసెంబర్ 07: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు

మిగతా 4లో..



# డిసెంబరు 9న 'విజయ్ దివస్'... రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

సూచించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

# సింహాద్రి అప్పన్న సేవలో విరాట్ కోహ్లీ.. ప్రత్యేక పూజలు

విశాఖపట్నం డిసెంబర్ 07: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విశాఖపట్నంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నాడు. ఆలయానికి చేరుకున్న కోహ్లీకి దేవస్థానం అధికారులు ఘనస్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కోహ్లీ గర్భాలయంలో సింహాద్రి అప్పన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం, ఆలయంలో విశిష్టత కలిగిన కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నాడు. దర్శనం పూర్తయ్యాక, ఆలయ అర్చకులు కోహ్లీకి వేద ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం అధికారులు కోహ్లీని సత్కరించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కోహ్లీతో పాటు యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు విజయం సాధించిన నేపథ్యంలో స్వామివారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా సింహాచలం ఆలయాన్ని సందర్శించిన విషయం తెలిసిందే.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

అమరావతి డిసెంబర్ 07: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.


## నిన్నటి వరకు ఒక లెక్క... నేటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, చ%uవశ్రీఖఅస్త్రుఖు=అంఖఅస్త్ర% ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... 'TELANGANA RISING'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.దఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

## బాలకిష్టమ్మ ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర) : కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మానవపాడు మండలం బోరవెల్లి గ్రామానికి చెందిన బాలకిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు వెళ్లి పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు

కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు. నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

ఆదర్శంగా ప్రజారాజక పాలన సాగిస్తున్నాం ఎక్కడలేని ఎవరూ ఊహించని అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వాటిని దిగ్విజయంగా అమలు చేస్తున్నాం. సన్నబియ్యం ఇందిర ఇండ్లు దేశానికి దిక్సూచిగా నిలిచాయి . ఏ రంగాన్ని విస్మరించకుండా ఏ ఒక్క వర్గం నిరాధారణకు గురికాకుండా అభివృద్ధి సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రగతి రథం పరుగులు తీస్తోంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం. వీటిలో నాలుగు గ్యారంటీలను అమలు చేశాం. మిగిలిన రెండు గ్యారంటీలలో కొన్నింటిని పాక్షికంగా అమలు చేశాం. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ రెండు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదు. అయినా వాటిని ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తాం. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అదే విధంగా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు పూర్తి సంతృప్తి ఉందన్న విషయం ఇప్పటివరకు జరిగిన ఉప ఎన్నికలే రుజువు చేస్తున్నాయి.

హైదరాబాద్‌లో తొలిసారి జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయమే దీనికి నిదర్శనం. ఈ ఎన్నికలను రిఫరెండమ్ అని ప్రతిపక్ష బిఆర్ఎస్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసుకుంటే మా ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డి గారి పాలనకు ఎన్ని మార్కులు ఇవ్వవచ్చో అందరికీ అర్థమవుతుంది. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో రెవెన్యూ, హౌసింగ్, సర్వే తదితర విభాగాలలో విప్లవాత్మక మార్పుల తీసుకువచ్చాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భూ సమస్యలను వీలైనంతవరకు తగ్గించడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తమ ప్రభుత్వం ముందున్న ప్రథమ లక్ష్యమన్నారు. ఇప్పటికే ఈ లక్ష్యదిశగా తాము చేపట్టిన చర్యలు విజయవంతంగా అమలు అవుతున్నాయన్నారు.

# శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల

**- సహకారంతో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సూచిక బోర్డు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**

గద్వాల డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల గద్వాల పూర్వ విద్యార్థులు కలసి గద్వాల ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సూచిక బోర్డును ఏర్పాటు చేసి అట్టి బోర్డును గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. హైదరాబాదు నుంచి కర్నూలు నుంచి గద్వాల మీదుగా రాయచూరు ప్రాంతానికి గాని ఐజా ప్రాంతానికి గాని వెళ్లే భారీ వాహనాలకు ఉదయము 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు గద్వాల పట్టణ కేంద్రంలోకి అనుమతి లేదని ఈ సమయాల్లో భారీ వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లాలని సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. భారీ వాహనాలు గద్వాల ప్రాంతం లోకి అనుమతి లేదని ఔటర్ రింగ్ రోడ్డు




వైపు వెళ్లాలని సూచిక బోర్డును ఏర్పాటు చేసిన శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, ట్రాఫిక్ కానిస్టేబుల్,శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు హెచ్ కె బషీర్ అహ్మద్, డాక్టర్ మహేష్, రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ అన్వర్, సతీష్, ప్రభాకర్, ఉస్మాన్, నూర్ సలాం ఉన్నారు.

# చదువుకున్న సరైన ఉద్యోగాలు లేక రాజకీయాల్లోకి యువత

శంకర్ పల్లి, డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): రాజకీయాలలోకి రాణించాలి అనుకునే యువత ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలలో పట్టుదలతో ఉండాలి. అందుకే చాలా మంది యువత.. చదువుకున్న ఉద్యోగాలు లేక గ్రామ పంచాయితీ ఎన్నికల బరిలో నిల్చుంటున్నారు. షాబాద్ మండలంలోని హైతాబాద్ వార్డు అభ్యర్థిగా ఎంఏ, బీఎడ్ చదువుకున్న మంగలి అనురాధ ఆంజనేయులు పోటీ చేస్తున్నారు.సాధారణంగా మహిళలు ఓటు వేయటానికి తప్ప పోటీకి ముందుకు రారు. డిగ్రీలు చదివిన విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్న యువతి, యువత పోటీ చేసేందుకు ముందుకు రావటం రాజకీయ మార్పునకు నాందిగా నిలుస్తోందన్నారు. విద్యావంతుల వలన గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. హైతాబాద్ గ్రామ ప్రజలు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. హైతాబాద్ లో బహుళ కంపెనీలు ఉన్నందున చదువుకున్న వారికి ఉపాధి కల్పనకు కృషి




మురికి వాడ లేకుండా, చూడడంతో పాటు మంచి రోడ్డు తాగునీరూ, వైద్యం సరిగ్గా అందే విధంగా చూస్తా. నిరక్షరాస్యత లేని గ్రామంగా తీర్చిదిద్దుతా. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అన్ని అందేలా చూస్తా అని అన్నారు.

# బసవరాజు శిల్పకళలకు జాతీయ గుర్తింపు

**- జిల్లా కళాకారుడికి అరుదైన గౌరవం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



జహీరాబాద్ డిసెంబర్ 07 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్ మండల కేంద్రానికి చెందిన హొతి బసవరాజు చెక్కిన అందమైన రాతి శిల్పాలకు ప్రాణం పోసినట్లుగా చెక్కిన ఈ శిల్పాలకు జాతీయ గుర్తింపు లభించింది. బసవరాజుకు చిన్నతనం నుంచి శిల్పకళలపై మక్కువ ఉండటంతో ఆయన ఆ కళల వైపే పరుగులు తీశాడు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే ు సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ గ్రామానికి చెందిన బసవరాజు 19 జూన్ 1979లో జన్మించారు. బసవరాజు తండ్రి అడిగప్ప టీచర్ వృత్తిలో కొనసాగుతుండగా, ఆయన శిల్పకళపై దృష్టి సారించారు. తండ్రి ప్రోత్సాహంతో, తల్లి ఆప్యాయతతో చదువు ముందుకు సాగిస్తూనే శిల్పకళపై ప్రేమ పెంపొందించుకున్నారు. తండ్రి ప్రోత్సాహంతో శిల్పకళలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రాజు చెక్కిన రాతి శిల్పాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బసవరాజు చెక్కిన శిల్పాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో 98వ జాతీయ ఆర్ట్స్ దినోత్సవానికి ఆహ్వానం అందింది. శిల్పకళలు చెక్కడంలో నైపుణ్యత సాధించిన బసవరాజుకు డాక్టరేట్ బిరుదు కూడా లభించింది. డాక్టర్ బసవరాజు చెక్కిన శిల్పాలలో విధి శిల్పాలు, సామాజిక సందేశాలతో పాటు ప్రకృతి పరిరక్షణ, చెట్ల పెంపకం, పశు – పక్షాదుల రక్షణ, కాలుష్య నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ఈ శిల్పాలు చెబుతుంటాయి. ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ నిర్వహించే సొసైటీ భవనంలో ఈ నెల 9న సాయంత్రం ఐదు గంటలకు సుష్మా కపూర్ ఆర్ట్స్ ???ట్కజర్ మరియు కన్సర్వేషన్ అధికారి చేత ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శనలో శిల్పి డాక్టర్ బసవరాజు రూపొందించిన రెండు కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలనున్నాయి ు అమ్మ ఒడిలో భూమాత, భారతీయ సంస్కృతిలో మానవులు – జంతువులు – జలాల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిపాదించేలా రూపొందించిన ఈ శిల్పాలు జాతీయ స్థాయిలో గుర్తింపును తెస్తాయని డాక్టర్ బసవరాజు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సర్పంచ్ గా అవకాశమిస్తే.. గ్రామాభివృద్ధికి కీలకమవుతా..

**-ముగ్గువెంకటాపురం సర్పంచ్ అభ్యర్థి వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి.**




కల్లూరు డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర) : పోటీ పడడమంటే అభివృద్ధి కోసం పడాలి. కానీ అవసరమైన వ్యవహారాల కోసం కాకూడదని మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం పంచాయతీ నందు సర్పంచ్ బరిలో ఉన్న వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అవసరాలను గుర్తించి పనిచేస్తానని అన్నారు. గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉందని వాటితో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సర్పంచ్ గా అవకాశం ఇస్తే శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. అవసరమైతే ప్రభుత్వ సహకారంతో అధికారుల సూచన మేరకు గ్రామం చుట్టూ సోలార్ సిస్టం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. స్వచ్ఛమైన మంచినీటి ఏర్పాటుకు అవసరమైన వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని డైరీ ఫామ్ యాజమాన్యాల సలహాలు మేరకు రైతులకు చేయూతగా ఉంటానని తెలిపారు. గతంలో తమ ఆధ్వర్యంలోనే గ్రామంలో 90% సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రామాలయ నిర్మాణంలో భాగస్వాములమైనామని అన్నారు. ప్రస్తుతం అవకాశం కల్పిస్తే గ్రామంలో పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపడతానని తెలిపారు.

## నేత్రపర్వంగా... ఆదితంపతుల కళ్యాణం

**- భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ జప యజ్ఞం**

**- శివ నామస్మరణతో దత్తగిరి**

**- ముగిసిన దత్త జయంతి ఉత్సవాలు**



జహీరాబాద డిసెంబర్ 07 (విజన్ఆంధ్ర) : జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం శనివారం రాత్రి దత్త జయంతి ముగింపు సందర్భంగా ఆది దంపతులైన శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ పరిసరాలు ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో మారుమోగింది. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆది దంపతుల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్తా, ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, పార్వతి పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. వైదిక పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. జహీరాబాద్, బీదర్, ఝరాసంగ. రాయికోడ్, మొగుడంపల్లి, నారాయణఖేడ్, భక్తులు కళ్యాణానికి హాజరయ్యారు. శనివారం అర్ధరాత్రి వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. గత వారం రోజుల నుంచి కొనసాగుతున్న ఉత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశాయి.

## చేవెళ్ల మండలంలో జోరుగా ప్రచారం..

**- ఓటర్ల మద్దతుకై ప్రతి ఓటరిని చేరుకుంటున్న అభ్యర్థులు**



చేవెళ్ల,డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చేవెళ్ల మండలవ్యాప్తంగా ప్రచారం ఉధృతంగా సాగుతోంది. తంగేడు పల్లి, మడికట్టు గ్రామాల్లో అభ్యర్థి ఎలుగేటి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలనుద్దేశించి 'గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను.. ఒక్క అవకాశం ఇవ్వండి' అంటూ ఓట్లను అభ్యర్థించారు. మండలంలోని మొత్తం 25 గ్రామ పంచాయతీలలో రెండు ఇప్పటికే ఏకగ్రీవం కాగా, మిగతా గ్రామాల్లో అభ్యర్థులు తమ స్వంత మేనిఫెస్టోలు రూపొందించుకుని ప్రజల ముందుకు వస్తున్నారు. విజయం సాధిస్తే గ్రామానికి చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించి మద్దతు కోరుతున్నారు. పోలింగ్‌కు సమయం దగ్గరపడడంతో గ్రామాల్లో ప్రచారం మరింత జోరుగా మారింది. అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో ప్రచార రీతిలో మరింత చురుకుదనం కనిపిస్తోంది. వారాంతం కావడంతో ఊరు విడిచి నగరాల్లో ఉన్న ఓటర్లను కూడా ప్రత్యేకంగా కలుసుకుని తమవైపు మళ్లించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులతో కలిసి ఇంటింటికీ తిరుగుతుండగా, మరికొందరు తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రచారం చేస్తున్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ మంది ఓటర్లను చేరుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రతి ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థులు మద్దతు కోరుతున్నారు.

## రేపే ఐక్య క్రిస్మస్ సంబరాలు

కల్లూరు,డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర) : పట్టణంలో చంద్రుపట్ల రోడ్డు నందు లక్కినేని వారి గ్రౌండ్స్ నందు మంగళవారం ఎఐసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్య క్రిస్మస్ సంబరాలు జరుగునున్నాయని మండల అధ్యక్షులు తెళ్ళ ఎబినేజర్ తెలిపారు. ఈ ఐక్య క్రిస్మస్ సంబరాలకు వాక్యోపదేశకులుగా అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరవుతారని తెలిపారు. ఈ సంబరాల్లో క్రిస్మస్ సంగీత గానాలు, క్యాండిలైట్ సర్వీస్, ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంబరాలు 9 న మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయని ప్రజలందరూ పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని కోరారు.

# సంపాదకీయం

## 12 గ్లోబల్ సమ్మిట్ పైనే ఆశలన్నీ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 కోసం రేవంత్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యాపార దిగ్గజాలు వస్తున్న సమ్మిట్‌కు ఎలాంటి అవంతరాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ భవితవ్యాన్ని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపేందుకు ఉద్దేశించిన ఈ సమావేశానికి కేవలం రెండు రోజుల టైం మాత్రమే ఉంది. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటో దాదాపు వంద ఎకరాల్లో నిర్మిస్తున్న ప్యూచర్ సిటీలో ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ముస్తాబు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రోగ్రామ్‌లో 20247 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రత్యేక విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో కూర్చొని తుది మెరుగులు దిద్దుతున్నారు. గ్లోబల్ సమ్మిట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ సంఖ్యలో వివీఐపీలు రానున్నారు. అందుకు తగ్గట్టుగానే అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ ఆశలతో ఏర్పాటు చేస్తున్న సమ్మిట్‌కు 40కుపైగా దేశాల నుంచి దాదాపు 15వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారు. వీరిలో చాలా మంది ఐటీ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన వాళ్లు, గూగుల్, అమెజాన్, ఇలా ప్రపంచంలోనే టాప్ కంపెనీల నుంచి వస్తున్నారు. ఫార్మా బ్యాంకింగ్, ఎడ్యుకేషన్, రంగాలకు చెందిన వాళ్లు కూడా సమావేశానికి హాజరవుతున్నారు. అందుకే ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వానికే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా ఆసక్తిగా చూస్తున్నాయి. ఇందులో పలువురు ముఖ్యమంత్రులు కూడా పాల్గొంటారని చెబుతున్నారు. డిసెంబర్ 8 అంటే సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ప్రారంభమవుతుంది. ఇందులో బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్‌షా, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ కె. బెరి, 2025 మిస్‌వ వరల్డ్ సుచతా చువాంగ్ శ్రీ, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్వైడర్ మొదటి రోజు వేదికపై కనిపించనున్నారు. వర్చువల్‌గా మైక్రోసాఫ్ట్ ఛైర్మ్ అండ్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బగ్గా లాంటి దిగ్గజాలు సమావేశంలో ప్రసంగిస్తారు. సినీ, క్రీడా ప్రముఖులు కూడా ఈ సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, నటులు రితేస్ దేశ్‌ముఖ్, రిషబ్ శెట్టి కూడా వస్తున్నారు. 26 ప్యానల్ డిస్కషన్స్ జరుగుతాయి. ఇందులో కాలుష్యరహిత ఇంధనం, గ్రీన్ మొబిలిటీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా తెలంగాణ, ఏరోస్పేస్, డిఫెన్స్, గిగ్ ఎకానమీ, మూసీ నది పునరుద్ధరణ, ఒలింపిక్స్, సాంస్కృతిక, పర్యాటకం లాంటి అంశాలు చాలానే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉన్నందున ప్రధానమంత్రి ఈ సదస్సుకు రావడం లేదని తెలుస్తోంది. వందేమాతరంపై డిస్కషన్ ఉన్నందున ఎంపీలు కూడా వచ్చేది అనుమానంగానే ఉంది. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ సంఖ్యలో ప్రతినిధులు వస్తున్నందున కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేశారు. దీన్ని సీనియర్ ఐఏఎస్ అధికారులు సబ్యసాచిఘోష్, జయేష్ రంజన, కృష్ణ భాస్కర్ సహా ఐఎస్‌బీ నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమం జరగాలని, ఎలాంటి అంశాలు ప్రస్తావించాలి, ప్రభుత్వ ప్రయార్టీలు ఏంటనే విషయాన్ని చర్చించి పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ వార్ రూమ్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లీడ్ చేస్తున్నారు. ఆదివారం నాటికి పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికి ఏమైనా లోపాలు తలెత్తితే సరి చేసేందుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సదస్సు జరుగుతున్న ప్యూచర్ సిటీలో భవిష్యత్ ఎలా ఉంటుందో స్పష్టంగా చెబుతోంది ప్రభుత్వం. వంద శాతం అండర్ గ్రౌండ్ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా ఎంత ఇంటర్నెట్ కావాలన్నా అందించబోతోంది. ఒకేసారి పదివేల మంది వైఫై వినియోగించుకునేలా సదుపాయం కల్పించింది. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ కోసం ప్రత్యేకంగా ఎక్కడికక్కడ క్యూఆర్ కోడ్ ఆధారిత లాగిన్స్ సౌకర్యాన్ని సిద్ధం చేసింది. గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఎక్కడ కూర్చున్నా సరే కార్యక్రమాలు తెలుసుకునేందుకు వీలుగా భారీ స్థాయిలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు సిద్ధం చేశారు. మరికొన్ని స్క్రీన్‌లపై తెలంగాణ రైజింగ్‌కు సంబంధించిన సమాచారం కంటిన్యూగా ప్రసారం అవుతుంది. విద్యుత్ కూడా అంతరాయం లేకుండా అందించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. సమావేశ పరిసర ప్రాంతాల్లో భూగర్భ కేబుళ్ల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ అందిస్తారు. 315 కేవీ సామర్థ్యం ఉన్న మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ సిద్ధంగా ఉంది. ప్రాంగణంలో ఉన్న 8 వేదికల్లో 3,000 టన్నుల సామర్థ్యంతో కూడిన ఏసీ మెషిన్స్ ఫిట్ చ్చేరు. మొత్తంగా సుమారు 5 వేల మంది సమ్మిట్‌కు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మూడంచెల భద్రత కల్పిస్తున్నారు. వెయ్యికిపైగా సీసీ కెమెరాలు అమర్చి సెంట్రల్ పోలీస్ కంట్రోల్‌రూంకు అటాచ్ చేశారు. లాఅండ్ ఆర్డర్ కోసం 1,500 మంది పోలీసులు, వెయ్యి మంది ట్రాఫిక్ నియంత్రణకే ఉంటారు.




## జూబ్లీహిల్స్ రెఫరెండం అంటే బీఆర్ఎస్ ను బండకేసి కొట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ) : బీఆర్ఎస్ కు మీ కొడుకు కేటీఆరే గుదిబండ అని కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ను బొందపెడుతూనే ఉంటారని అన్నారు. ఇద్దరు సర్పంచులను, వార్డు మెంబర్లను కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని గతంలో కేసీఆర్ ఎవరితోనైనా మాట్లాడేవారా అని ప్రశ్నించారు రేవంత్. ప్రజాప్రతినిధులకు కూడా అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్.. ఇపుడు సర్పంచ్ లను,వార్డు మెంబర్లను పిలిచి మాట్లాడుతున్నారని అన్నారు. ఒకప్పుడు కేసీఆర్ ఎంతో ఘనంగా బతికారని.. వాళ్ల ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్ మెంట్ ఇచ్చేవాడు కాదన్నారు...మంత్రులను గేట్ దగ్గరి నుంచే పంపించేవారని చెప్పారు. నిలువ నీడలేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు రేవంత్. గత పదేండ్లలో కేసీఆర్ ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని.. ఇందిరమ్మ ఇండ్ల కోసం 22500 కోట్ల ఖర్చుచేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ పదెకరాల్లో 150 కోటల గడీ కట్టుకున్నారు కానీ.. పేదవాడికి ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని చెప్పారు. .

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోంది

**ఎర్ర'బల్లి' దయాకర్ రావు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేదు పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్రబల్లి'**

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



పర్వతగిరి.డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర) : పర్వతగిరి మండలం పరిధిలోని మాల్యా తండా, ఏనుగల్లు, గుగులోతు తండా, చింతనెక్కొండ, దౌలత్ నగర్, చెరువుకొమ్ము తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎర్ర'బల్లి' దయాకర్ రావు నీకు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేకనే ఐదేళ్లు అభివృద్ధి చేయలే మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి' ప్రజలు బుద్ధి చెప్పిన కూడా సిగ్గు లేకుండా ఇంకా మా సీఎం రేవంత్ రెడ్డి మీద పిచ్చి కూతలు చూస్తున్నావు మేము కాదు ప్రజలే నీ నాలుక చీరేస్తారు. మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి'. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల మాల్యా తండా భూక్యా మంజుల - శ్రీనివాస్, ఏనుగల్లు గ్రామ సర్పంచ్ అభ్యర్థి తొర్రి పద్మ యాదవ్, గూగులోతు తండా సర్పంచ్ అభ్యర్థి గూగులోతు గమ్మి భాయ్, చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాదుల రవి, దౌలత్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఐలపాక స్వరూప - సమ్మయ్య, ఏబి తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు కిషన్ నాయక్, సీకె తండా సర్పంచ్ అభ్యర్థి బానోతు లక్ష్మి - మోహన్ నాయక్ గార్ల గుర్తుల మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నాగరాజు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మాట్లాడితే మాది రైతు ప్రభుత్వం అని మాట్లాడుతున్నాడు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ వ్యాప్తంగా ఈ ప్రభుత్వం 49 వేల మంది రైతుల దగ్గర మక్క పంట కొని దాదాపు రూ.450 కోట్లు బకాయిలు పడ్డారు. పంట కొని 50 రోజులైనా ఇప్పటికి రైతులకు డబ్బులు ఇవ్వలేదు.. రైతులు ఇంకో పంట వేసుకోవడానికి కూడా వారి దగ్గర డబ్బులు లేవు. ప్రభుత్వం 50 రోజులైనా పంట కొని డబ్బులు ఇవ్వకపోవడంతో, చాలా మంది రైతులు మద్దతు ధర కంటే తక్కువకు బయట మక్కలు అమ్ముతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మక్క రైతులకు బాకీ పడ్డ రూ.450 కోట్లను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని మక్క పంట కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

## పోలీస్ స్టేషన్లో దొంగతనం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): దొంగల వద్ద రికవరీ చేసిన రూ.1.75 లక్షల ఫోను చోరీ చేసిన పోలీస్ డ్రైవర్ . హైదరాబాద్ - మెహదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద తన ఫోను పోయిందని ఫిర్యాదు చేసిన వ్యక్తి. సీసీ కెమెరాల ఆధారంగా దొంగను పట్టుకుని, ఫోన్ రికవరీ చేసి, లాకర్లో దాచిపెట్టిన మెహదీపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది రూ.1.75 లక్షల ఫోన్ కావడంతో దానిపై కన్నేసి, కొట్టేసిన పోలీస్ డ్రైవర్ శ్రవణ్ కుమార్. శ్రవణ్ కుమార్ దొంగతనం చేసాడని నిర్ధారించి, అతన్ని రిమాండుకు తరలించిన ఉన్నతాధికారులు

## ఆర్థిక సాయం అందించిన తోటి సిబ్బంది



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలనిరుపేద కుటుంబానికి తోటి సహ ఉద్యోగులు అండగా నిలిచారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎస్.ఎస్.సి.బి.పి.ఎల్ సంస్థలో పనిచేస్తున్న సిద్దిపేట జిల్లా రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన మీరుదొడ్డి శ్రీశైలం అనే వ్యక్తి ఇటీవల తమ తల్లిని కోల్పోయాడు. తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న శ్రీశైలం కుటుంబాన్ని తోటి సిబ్బంది ఓదార్చి మనోధైర్యాన్ని అందించారు. శ్రీశైలం కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి చలించిపోయి 51 వేల 500 రూపాయలు జమ చేసి వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సహోద్యోగికి అండగా నిలిచిన సిబ్బందిని గ్రామస్తులుఅభినందించారు. కార్యక్రమంలో పల్లె వికాస్, చిలుముల యాదగిరి, పల్లె ప్రేమ్ కుమార్, చెందిరెడ్డి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక చర్యలు చేపట్టారని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు ఉచిత బియ్యం ఇండ్లు మరుగుదొడ్లు గ్యాస్ కనెక్షన్లు 5 లక్షల రూపాయల ఉచిత వైద్యం పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలు యువతకు స్వయం ఉపాధి రుణాలు లక్పతి దీదీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా కో కన్వీనర్ శేరి శ్రీధర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి చేవెళ్ల ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాల ఇచ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచి గ్రామాల్లో సంపద సృష్టికి బాటలు వేశారని ఆయన స్పష్టం చేశారు గ్రామాలలో రోడ్లు మరుగుదొడ్లు వీధి దీపలు స్మశాన వాటికలు రైట్ వేదికలు హరితహారం కింద మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వం నిధుల సహకారంతోనే అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటి గారి శివరాజ్ జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి పాండుగౌడ్ వివేకానంద రెడ్డి విజయభాస్కర్ రెడ్డి అనిల్ యాదవ్ నరోత్తం రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవాకు వెళ్ళే జంటలు జాగ్రత్త!




హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): గోవాలో ప్రేమ జంట వీడియోలు తీసి, బ్లాక్మెయిల్ చేసిన హోటల్ యజమాని. మరొకరితో పెళ్లయిందని, వదిలేయమని వేడుకున్నా వినకుండా బెదిరింపులు, పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు. హైదరాబాద్- ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన ఒక మహిళ(35), తన పెళ్లికిముందు 2023 సంవత్సరంలో ఒక వ్యక్తితో కలిసి గోవా వెళ్లగా, వారికి బస, ఇతర ఏర్పాట్లు చేసిన యశ్వంత్(40) అనే వ్యక్తి. ఇటీవల మహిళకు ఫోన్ చేసి, గతంలో మీరు సన్నిహితంగా ఉండే వీడియోలు తీశానని, రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన యశ్వంత్. తనకు ఇప్పుడు వేరే వ్యక్తితో పెళ్లయిందని, తన వైవాహిక జీవితం చెడిపోతుందని, వదిలేయమని వేడుకున్నా యశ్వంత్ వినకపోవడంతో, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న సనత్‌నగర్ పోలీసులు..

## సిద్ధిపేటలో 'భారత రాజ్యాంగం -విలువలు' పుస్తక ఆవిష్కరణ



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధిడిసెంబర్ 7: సిద్దిపేటలోని సరస్వతీ శిశు మందిర్‌లో రాజ్యాంగ దినోత్సవ పక్షోత్సవాల సందర్భంగా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం-విలువలు' పుస్తకాన్ని జిల్లా అధ్యక్షులు డా. ఏ. అరవింద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 15, 16, 17 ఆర్టికల్‌లు సమానత్వం, సోదరభావం, న్యాయం వంటి మౌలిక హక్కులను అందిస్తున్నాయని తెలిపారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర వ్యాప్తంగా కుల-మత విభేదాలు లేని సమాజ నిర్మాణం, ముఖ్యంగా సంచారజాతుల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. సంచారజాతుల కొన్ని కులాల పేర్లు ఇంకా ప్రభుత్వ రికార్డుల్లో లేవని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, మనోహర్, సంతోష్, మల్లారెడ్డి, విజయ భాస్కర్, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్వ వృక్షాన్ని ఇంట్లో పెంచితే....ఫలితాలు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): ముక్కంటి శివునికి బిల్వ పత్రాలతో పూజించడం ద్వారా ఏర్పడే ఫలితాలు ఏంటో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే. బిల్వ పత్రాల్లో రకాలు వున్నాయి. వాటిలో మహా బిల్వం, తీగల బిల్వం, కర్పూర బిల్వం, సిద్ధ బిల్వం అనేవి వున్నాయి. ముఖ్యంగా మూడు ఆకులతో కూడిన బిల్వ పత్రాలే పూజకు శ్రేష్టమైనవి. ఈ బిల్వ పత్రాలతో శివపరమాత్మను పూజించడం ద్వారా పాపాలను తొలగించుకోవచ్చు. అష్టైశ్వర్యాలను పొందవచ్చు. ఈ బిల్వ పత్రాలను పూజకు సిద్ధం చేసుకోవాలంటే.. సూర్యోదయానికి ముందే సిద్ధం చేసుకోవాలి. రోజూ శివునికి బిల్వార్చన చేయడం ద్వారా అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయి. ముఖ్యంగా శివరాత్రి పూట బిల్వాష్టకం పారాయణం చేయడం మంచిది. బిల్వ పత్రాలతో పూజించిన శివుడిని పూజించినట్లైతే ఏడు జన్మల పాపం తొలగిపోతుందని విశ్వాసం. కానీ బిల్వ పత్రాలను సోమవారం, అమావాస్య, పౌర్ణమి, చతుర్థి, అష్టమి, నవమి తిథుల్లో చెట్టు నుంచి తీయడం కూడదు. దానికి బదులు ముందు రోజే బిల్వ పత్రాలను తీసి వుంచుకోవడం మంచిది. ఇలా ముందే చెట్టు నుంచి తీసిన బిల్వాన్ని ఆరు నెలల వరకైనా వుంచి పూజించవచ్చునని పండితులు చెప్తున్నారు. పూజకు ఉపయోగించిన బిల్వ పత్రాలనే మళ్లీ అర్చనకు ఉపయోగించవచ్చు. ఇందులో ఎలాంటి దోషం లేదు. బిల్వార్చన కోటి జన్మలకు పుణ్యాన్ని ఇస్తుంది. ఇంకా ఇంట్లోనే బిల్వ వృక్షాన్ని పెంచడం సత్ఫలితాలను ఇస్తుంది. ఈ బిల్వ వృక్షాన్ని పెంచడం ద్వారా అశ్వమేధయాగం చేసినంత ఫలితం దక్కుతుంది.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వినూత్న హాస్పటల్..



సూర్యాపేట డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): పట్టణంలోని వినూత్న హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉర్లుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో,న్యూరో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి సామాజిక బాధ్యతగల వ్యక్తి కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువస్తాయని చెప్పారు. ముఖ్యంగా గ్యాస్ట్రో, న్యూరో వంటి కీలక విభాగాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని, తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నగేష్, మధుకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**పాలకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తా**

**బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**





సంగెం డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): గ్రామ ప్రజల ఆశీర్వదిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బాసిపాక భాస్కర్ అన్నారు. మండలంలోని గవిచర్ల గ్రామా సర్పంచ్ అభ్యర్థి భాషిపాక భాస్కర్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలు గ్రామపంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా గ్రామం కోసం పాలకుడిగా కాకుండా మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధి గా పని చేస్తానని అన్నారు. ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమి స్తానని ప్రతి కుటుంబానికి మేలు చేస్తానని ప్రజల సంక్షేమవే ధ్యేయంగా పని చేస్తానన్నారు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు. గ్రామంలో విద్యుత్ దీపాలు సిసి రోడ్లు తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఒక్కసారి సర్పంచిగా తనను వార్డు మెంబర్లను గెలిపించి ఆశీర్వదించండి. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ ధోనికెల రమ శ్రీనివాస్, వార్డు మెంబర్ల అభ్యర్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్‌లో బీజేపీ మహా ధర్నా

**కుత్బుల్లాపూర్ నేత రావుల శేషగిరి ఘాటు వ్యాఖ్యలు**

**ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగుతుందన్న శేషగిరి**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7: (విజన్ ఆంధ్ర)బీ ఇందిరాపార్క్ వద్ద జరిగిన బీజేపీ మహా ధర్నాలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి పాల్గొని ఆందోళనకు విశేష స్పందనను తీసుకొచ్చారు. ప్రజల సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ ,ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం ఇప్పుడే అవసరమని, బీజేపీ అలాంటి సమగ్ర మార్పుకు సిద్ధంగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, మౌలిక వసతుల లోపాలపై ప్రభుత్వం దృష్టి సారించాలంటూ బీజేపీ నేతలు గళమెత్తారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొని తమ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసమే ఈ పోరాటం అని, ఇలాంటి ఉద్యమాలు ఇంకా కొనసాగనున్నాయని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# పాలకునిగా కాదు మీ ఇంటి సేవకునిగా వస్తా

**-ఉంగరం గుర్తుకు మీ ఓటు వేయండి**

**-నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించండి**

**- పట్లూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోతు పరశురాం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : పదవీ ఆకాంక్ష నాకు లేదని పట్లూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోతు పరశురాం అన్నారు. మన ఊరు అభివృద్ధి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోగల పట్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బానోతు పరశురాం, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ తో కలిసి విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను కోరారు. పాలకునిగా కాకుండా మీ ఇంటి సేవకునిగా సేవ చేస్తానని చెప్పారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ ఎప్పటికీ మీ మనిషిగానే మసులుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమేనని ధీమా వ్యక్తం చేశారు. నా లక్ష్యం మాత్రం పట్లూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రథమ లక్ష్యమని తెలిపారు. అధికారం చలాయించడానికి నేను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆయన అన్నారు. ఆప్యాయంగా మిమ్మల్ని మీతో పాటు మీ కుటుంబ సభ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



రేగొండ,డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర): గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించం గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు ఉమ్మడి రేగొండ మండలంలోని- జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న నిర్వహించారు.- ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందాని, రానున్న మూడేళ్లలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు గ్రామాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నారు.గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.(ఆదివారం) భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మరియు రేగొండ మండలాల్లోని జగ్గయ్యపేట, సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, రేగొండ, రామన్నగూడెం తండా, జూబ్లీనగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, నాయినేని సంపత్ రావు, మోడెం ఉమేష్ గౌడ్, ఆయాగ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు గడ్డం విజయ సుధాకర్, చల్ల రమ రవీందర్ రెడ్డి, రవళి వీరు నాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, రెండు మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా నరాల సత్యనారాయణ



ఖమ్మం, డిసెంబర్ 7 ( విజన్ ఆంధ్రా) : తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పొలిటికల్ జేఏసీ రెండు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల కోసం రెండు వేల మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిం చాలని 3500 మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని తీర్మానించడం జరిగినది అని తెలియజేశారు . తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రజా సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తుంది . ప్రజలే మా ధైర్యం , ప్రజల కోసమే మా పోరాటం అనే నినాదంతో ఏర్పడినదే తెలంగాణ పొలిటికల్ జేఏసీ అని అన్నారు . వైస్ చైర్మన్ గా ధారావత్ గణేష్ నాయక్ , వట్టం ఉపేందర్ , అంగోతు రాంబాబు , సెక్రటరీ జనరల్ గా బత్తుల సోమయ్య , ప్రధాన కార్యదర్శిగా బానోతు హుస్సేన్ నాయక్ , పూనెం శ్రీనివాస్ , అధికార ప్రతినిధిగా తోడేటి శంకర్ గౌడ్ , అనంతుల మధు , రాష్ట్ర కార్యదర్శులుగా తుల్జా రెడ్డి , పాలకుర్తి కృష్ణ , సంగిశెట్టి క్రిస్టా ఫర్ , మహిళా కార్యదర్శిలుగా కంచర్ల మంజూష , కందుకూరి శ్వేత , సింగరాజు శ్యామల, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మాలోతు రామన్న నాయక్ , తునికి పాటి చారి , ఇస్లావత్ సంతోష్ నాయక్ , కుక్క సత్యం గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ పేర్కొన్నారు .

# హామీలన్నీ నెరవేరుస్తా: నరేష్



అనంతగిరి, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): డిసెంబర్ 14వ తారీఖున జరగబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా అనంతగిరి మండలం పాలవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టపల్లి నరేష్ గౌడ్ ను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆయన ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తోడ్పడే విధంగా మేనిఫెస్టోను విడుదల చేశారు. వాటిలో భాగంగా 1) పాలవరం గ్రామాల ఇప్పటినుండి ఆడపిల్లలు జన్మనిచ్చిన ప్రతి తల్లికి డెలివరీ అయిన తర్వాత ఆ కుటుంబానికి 5000 రూపాయలు అందజేయడం జరుగుతుంది. 2). ప్రతి ఆడపిల్ల పెండ్లికి 5000 రూపాయల నగదు పెళ్ళికూతురికి పెళ్ళికొడుకు అందజేయడం జరుగుతుంది. 3. పెన్షన్ రాని వారికి కూడా కోదాడ ఎమ్మెల్యే తో మాట్లాడి తక్షణమే పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం 4. గ్రామ ఎస్సీ కాలనీ శిథిలావస్థలో ఇండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొత్త ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తాం. 5. గ్రామ మెయిన్ రోడ్డు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే నిధుల నుండి ఇప్పించి తక్షణమే డ్రైనేజీని నిర్మాణం ప్రారంభిస్తాం. 6. పాలవరం, రంగయ్య గూడెం గ్రామంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది. 7. వీధి దీపాలు పోయిన వెంటనే ఒక గంటలో మరమ్మతులు చేయడం పాలవరం రంగయ్య గూడెం గ్రామంలో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే తక్షణ సహాయం క్రింద దహన సంస్కారంకు 5000 రూపాయల సాయం అందిస్తాం. 8. రవి ఎన్నారై ఫండ్స్ తో ప్రతి సంవత్సరం గ్రామంలో ప్రతిష్టించే వినాయక ,కనకదుర్గ విగ్రహాలు అందజేస్తాం. 9. పాలవరం రవి గూడెం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల జనవరి 26 ,ఆగస్టు 15న ప్రతి ఏటా ఆటల పోటీలకు బహుమతులు మరియు ప్రాథమిక పాఠశాలకు అందజేస్తాం. 10. గ్రామ యువతకు స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వడం జరుగుతుంది. 11. పాలవరం రంగయ్య గూడెం గ్రామంలో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తో పాటు ఎన్ఆర్ఐ ఫండ్స్ నుండి అందరికీ ఒక నెల వెయ్యి రూపాయలు అందజేస్తాం. 12. రంగయ్య గూడెం గ్రామంలో ప్రత్యేక రేషన్ షాపు ఏర్పాటుచేసి స్థానికంగానే పెన్షన్ అందజేస్తాం. 13. మెయిన్ రోడ్డు పై ఉన్న వీధి స్తంభాలకు పెద్దపెద్ద ఎల్ఈడి లైట్లు అమర్చడం జరుగుతుంది. 14. ప్రతి ఒక్క వీధిలో ఎన్ఆర్ఐ ఫ్రెండ్స్ తో ప్రజలు కూర్చోవడానికి బల్లాలు ఏర్పాటు చేస్తాం. 15. ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేస్తాం. 16. ప్రతి ఏటా విద్యార్థులకు 9 ,10 తరగతి విద్యార్థులు చేయుత క్రింద మొదటి బహుమతిగా 3016, రెండో బహుమతిగా 2016 అందిస్తాం. 17. పాలవరం రంగయ్య గూడెం ప్రజలకు చెప్పిన హామీలను పథకాలు అన్ని మీకు అందించాలంటే సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు.

# అవకాశం ఇవ్వండి....అభివృద్ధి చేస్తా...

## - రుద్రంగి సర్పంచ్ అభ్యర్థి గంగం స్వరూప రాణి మహేశ్...



రుద్రంగి ,డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర ): సర్పంచ్ ఎన్నికల ప్రచారం భాగంగా బిఆర్ఎ స్ ప్రోత్సహంతో సర్పంచ్ అభ్యర్థిగా గంగం స్వరూప రాణి మహేష్ ఇంటింటికి తిరుగుతూ 11న జరిగే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి విశేష ప్రజల మద్దతు లభిస్తుండడంతో ఉత్సాహంగా గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో కె సిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీ చేరి ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందడం వెంటనే ఎంపీపీ కావడం, గత పది సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్పటి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ తో కలిసి బండమీద బడి, కస్తూర్బా పాఠశాల, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, రైతు వేదిక,ఇలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టడం జ రిగిందన్నారు. ప్రజాసేవచేయడం మళ్లీ అనుకోకుండా మా నాన్న స్థానంలో సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ తరఫున నాయకుల, ప్రజల ఆదరాభిమానాలతో పోటీ చేయడం తనకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే రుద్రంగిని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తానని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి స్వరూప రాణి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల టిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పలు కులసంఘాల నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పొట్లపల్లి గ్రామ సర్పంచ్‌గా యువకుడు రాచపల్లి శ్రీనివాస్

**సమస్యల సాధనే నా లక్ష్యం**

**సర్పంచ్ గా గెలిపిస్తే పొట్లపల్లి గ్రామాన్ని**

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాచపల్లి శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ రెండో వేములడగా పేరుగాంచిన పొట్లపల్లి గ్రామంలోని స్వయభూ రాజరాజేశ్వరుని దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటానని, గ్రామంలో ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు మరియు వీధిలైట్లు వేయిస్తానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని, అర్హులైన ప్రతిఒక్కరికి పింఛన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాకుండా ఇల్లు లేని వారికి ఖాళీ స్థలం ఉన్నచో ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తానని మరియు స్థలాన్ని ఇప్పిస్తానని అంతేకాకుండా పొట్లపల్లి గ్రామంలో రైతుల ఇబ్బందులను తెలుసుకొని వడ్లను కాంటా పెట్టుకోవడానికి ఎండపోసుకోవడానికి సంబంధించిన మార్కెట్ యార్డ్ ని తీసుకురావడంలో కృషి చేస్తానన్నారు. స్మశాన వాటిక ఇప్పుడున్న స్థలంలో కొంత భాగం పూర్తయిందని కానీ అక్కడ సౌకర్యాలు లేవని వర్షాకాలం వస్తే పూర్తిగా మునుగుతుందని కావున దానిని వేరే చోటుకు మార్చడముతో పాటు అన్ని హంగులతో స్మశాన వాటికను వాకుంటదామం కట్టే విధంగా తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు .గ్రామంలో కమిటీ హాల్ నిర్మాణం రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి పందిళ్ల రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం అర్హులైన రేషన్ కార్డులు వితంతు పింఛన్లు మరియు పొట్లపల్లి ప్రజలకు అవసరమైన ప్రతి ఒక్క పనిని ముందుండి మీ బిడ్డగా మీ కన్న కొడుకుగా 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల అభ్యర్థులు బత్తిని రాజు, రాచపల్లి శంకర్,గడిపే పద్మ, నాంపల్లి శంకర్, రాచపల్లి కవిత,చొప్పరి శ్రీనివాస్, పాకాల శ్యాంసుందర్ గౌడ్, సువర్ణ, అక్బర్, జొన్నలగడ్డ మహేందర్, (సుంకరి) ప్రజలు పాల్గొన్నారు.

# 27 వార్డు స్థానాలు ఏకగ్రీవం



పెన్ పహాడ్, డిసెంబర్ 7 ( విజన్ ఆంధ్ర): మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగే స్థానాలలో నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. దీంతో అధికారులు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడించి, సర్పంచ, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో 256 వార్డు స్థానాలకు గాను 27 వార్డు స్థానాలలో సింగిల్ నామినేషన్, ఉపసంహరణ ద్వారా 27 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా అయ్యాయి. ఏకగ్రీవమైన స్థానాలలో సింగరెడ్డి పాలెం గ్రామపంచాయతీ నుండి యరకచర్ల వెంకన్న( అబ్రహం), జల్మాల్ కుంట తండా గ్రామపంచాయతీ ధారావత్ సౌందర్య లక్ష్మణ్ తదితరులు ఏకగ్రీవమయ్యారు. రెండో విడతల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో సర్పంచ, వార్డు స్థానాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులంతా ప్రచారాలపై దృష్టిపెట్టారు. ఎన్నికలకు కొద్దిరోజుల సమయం మాత్రమే ఉండడంతో వారికి ఎన్నికల అధికారులు కేటాయించిన గుర్తులతో ఓటర్లను కలిసి మద్దతు కూడగడుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీల్లో సర్పంచ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారికి మద్దతు ఇచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటబెట్టుకొని ఓటర్లను కలుస్తున్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల**

**పరిష్కార వ్యవస్థ (PGRS) నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి**

**ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

కడప,డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర)ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా,సమర్పించుకోవచ్చునన్నారు
డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం : డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

**- గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా**

**- రుద్రంగి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గండి నారాయణ**



రుద్రంగి డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచిగా తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని రుద్రంగి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గండి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ బలపరిచి నా అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని పనులను చూసి ఓటు వేయాలనీ ఇంటింటా తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుడు సర్పంచ్ గా ఉంటే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆలోచించి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూచిపూడి గ్రామంలో నాలుగు గడ్డివాముల దగ్ధం

**రెండు లక్షల ఆస్తినష్టం**



కోదాడ, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కూచిపూడి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామ శివారులో ఉన్న మెట్టుశ్రీనివాసరావు, రామిశెట్టి మొగిలి, పసుపులేటి శ్రీనివాసరావు, శెట్టి గోవిందరావుకు చెందిన గడ్డివాములు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో సుమారు రూ. 2 లక్షల విలువైన గడ్డి దగ్ధమై భారీ నష్టం వాటిల్లింది. మంటలు వేగంగా వ్యాపించడంతో గ్రామస్తులు నీళ్లు, మట్టి పోసి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు పక్క ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపులోకి తీసుకొన్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. స్థానిక పంచాయతీ అధికారులు నష్టాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

## పోలీసు జీపును ఢీ కొట్టిన లారీ

**తప్పిన పెను ప్రమాదం, స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్, క్లీనర్**






హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 7: హనుమకొండ నుండి హుస్నాబాద్ వస్తున్న లారీ పోలీస్ జీపును ఢీకొన్న ఘటన హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే హనుమకొండ నుండి హుస్నాబాద్ వైపు వెళ్తున్న చేపల లోడ్ లారీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ దగ్గర నిలిపి ఉంచిన వాహనాన్ని, భారీ కేడ్లను అర్ధరాత్రి వేళ వేగంగా ఢీకొట్టింది. దీంతో పోలీసు జీపు సుమారు 200 మీటర్ల దూరం వరకు వెళ్లి పంట పొలాల్లోకి దూసుకెళ్లిపోయింది. కాగా ఈ ప్రమాదం జరిగిన సమయంలో జీప్ లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. లారీ అదే వేగంతో వెళ్లి ప్రక్కకు పడిపోగా చేపలతో నిండి ఉన్న బాక్సులు చెల్లా చెదురుగా పడిపోయాయి. లారీ డ్రైవర్ మరియు క్లీనర్ కు గాయాలయ్యాయి. గాయపడ్డ ఇరువురిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఘటనా స్థలానికి చేరుకున్న ఏసిపి, సీఐ,ఎస్ఐ రోడ్డుకు ఇరువైపులా పడి ఉన్న వాహనాలను క్రేన్ సహాయంతో తీసి వేయించి రోడ్డుపై వెళ్లే వాహనాలకు లైన్ క్లియర్ చేశారు. చేపలను గ్రామ ప్రజలు దొరికినవి దొరికినట్లు తీసుకెళ్లారు.

## ఆశీర్వదించి ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి**

**-బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**- ముత్తారం సర్పంచ్ అభ్యర్థి సుధటి రవీందర్ రావు**



ముత్తారం,డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): ముత్తారం మండల కేంద్రం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుధటి రవీందర్ రావు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు. మాట్లాడుతూ గడపగడపకు తిరుగుతూ ప్రజలకు నమస్కారాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని,ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తానని,మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. గ్రామానికి నిధులు తెచ్చి అని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మీకు మాటిస్తున్నానని తెలిపారు. గ్రామానికి వచ్చే నిధులు గ్రామంలో ఏ పనికి కేటాయించాలో గ్రామస్తుల సమక్షంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ముత్తారం గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరాడు.

**ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి చింతకుంట్ల చింతయ్య ఉంగరం గుర్తుకు ఆశీర్వాదం చేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి**



తుంగతుర్తి డిసెంబర్ 8( విజన్ ఆంధ్ర): రావులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన చింతకుంట్ల చింతయ్య గ్రామ ప్రజల సమక్షంలో తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ఏకైక ధ్యేయమని, రాజకీయ పార్టీల వాగ్దానాలకు కాకుండా ప్రజల అభీష్టం మేరకే పని చేస్తానని చెప్పారు..రావులపల్లిలో ఎన్నాళ్లుగానో నిలిచిపోయిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చింతయ్య హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ ఆయన కోరారు.. చింతయ్య ప్రకటించిన ముఖ్య సంకల్పాలు – ప్రజల అవసరాలకు అద్దం

కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం: గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటిని గ్రామ పరిధి నుండి తరలించే చర్యలు, శాస్త్రీయ రీతిలో నియంత్రణ చేపడతానని హామీ.

30 పడకల కొత్త వైద్యశాల నిర్మాణం: ప్రస్తుత వైద్య సదుపాయాలు గ్రామ అవసరాలకు సరిపోకపోవడంతో, కొత్తగా మంజూరైన వైద్యశాలను పూర్తిస్థాయి సిబ్బంది, వైద్యులు, అత్యవసర చికిత్సా పరికరాలతో కూడిన కొత్త ఆసుపత్రి నిర్మాణానికి కృషి .

కర్మాల–రావులపల్లి ఆనకట్ట నిర్మాణం: ఆనకట్ట నిర్మాణం ద్వారా నీటి నిల్వ పెంచి, భూగర్భజలాలు మెరుగుపరచి, వ్యవసాయానికి తగినట్లుగా సంవత్సరం పొడవునా నీరు అందుబాటులో ఉండేలా చర్యలు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: ప్రతి ఇంటికి 24 గంటల పరిశుభ్రమైన తాగునీరు అందేలా కొత్త మిషన్లు, బోర్‌లు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు.

అంగన్వాడి భవనాల నిర్మాణం: పిల్లల ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం కోసం మౌలిక సదుపాయాలతో కూడిన అంగన్వాడి కేంద్రాల నిర్మాణం.

రావులపల్లి–సూర్యాపేట–తొర్రూరు రోడ్డు నిర్మాణానికి కృషి: రవాణా, వ్యాపారాల అభివృద్ధి కోసం ప్రధాన రోడ్డును మరింత సౌకర్యవంతం చేయడం.

పశు వైద్యశాల నిర్మాణం: గొర్రెలు, ఎద్దులు మాత్రమే కాకుండా గేదెలు, పశువుల సంరక్షణ కోసం ప్రత్యేక పశువైద్యశాల ఏర్పాటు.

రేషన్ షాప్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: గ్రామ ప్రజలకు సమయానికి, నాణ్యమైన సరుకులు అందేలా రేషన్ వ్యవస్థను పారదర్శకంగా మార్చడం.

సొంత భవన నిర్మాణం

సీసీ రోడ్లతో గ్రామ మొత్తం అభివృద్ధి: ప్రతి వాడ, బస్తీ, తండాలో సీసీ రోడ్ల నిర్మాణం చేసి రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం.

చెరువు అలుగు వద్ద రోడ్డు కల్వర్ట్ నిర్మాణం: వర్షకాలంలో రాకపోకలకు అడ్డంకులు తొలగించేలా కొత్త కల్వర్ట్ నిర్మాణం.

రావులపల్లి – తూర్పుగూడెం రోడ్డును అప్‌గ్రేడ్ చేయడం.

స్మశానవాటిక మార్పు, అభివృద్ధి: స్మశానవాటికలో విద్యుత్, నీరు, షెడ్లు, రోడ్లు వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు.

డ్రైనేజీ, మురికికాలువల నిర్మాణం: గ్రామంలో పరిశుభ్రత కోసం కొత్త డ్రైనేజీ లైన్ల నిర్మాణం, కాలువల శుభ్రత.

కుల సంఘాల కోసం కమ్యూనిటీ హాళ్లు: ప్రతి సంఘానికి సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రత్యేక కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం.

గ్రంథాలయం ఏర్పాటు – యువతకు చదువులో ప్రోత్సాహం: గ్రూప్–1, గ్రూప్–2, పోలీస్, ఆర్మీ వంటి పరీక్షలకు కావలసిన మెటీరియల్, కరెంట్ అఫైర్స్ అందుబాటులో ఉంచడం.

ఇల్లు లేని వారికి ఇంటి మంజూరు: గృహం లేని నిజమైన నిరుపేదలకు ఇళ్లు మంజూరైందుకు ప్రభుత్వంతో కలిసి కృషి.

యువత–మహిళలకు రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి: ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న యువత, మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వ్యాపారాలు ప్రారంభించేందుకు సాయం.

వ్యవసాయ రైతులకు సబ్సిడీ పథకాలు అందుబాటులోకి: ఎరువులు, విత్తనాలు, యంత్రాలు, బోర్లు వంటి వాటిపై రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సబ్సిడీలు అందేలా కృషి. చింతయ్య మాట్లాడుతూ, "రాజకీయాలు కాదు సేవ చేసే మనస్సు ఉంది. రావులపల్లి అభివృద్ధి కోసం ప్రతి ఇంటిని సంతోషభరితం చేయడానికి పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. రావులపల్లిని మోడల్ గ్రామంగా మార్చేందుకు ప్రజల సహకారం కోరుతూ, ఉంగరం గుర్తుకు మీ విలువైన ఓటు ఇవ్వండి అని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజలకు అందుబాటులో ఉండీ గ్రామ సర్పంచ్ గా సేవాలందిస్తా

**బిజెపి బలపరిచిన అంతకపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి జంగపల్లి శ్రీనివాస్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామ సర్పంచ్ గా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే బీజేపీపార్టీ బలపరచిన అభ్యర్థి జంగపల్లి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గా బరిలో నిలిచున్నారు. ఈ సందర్భంగా జంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అంతకపేట గ్రామాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకువచ్చి వారి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రతి వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల ద్వారా ఉపాధి హామీ కల్పిస్తారని హామీ ఇచ్చారు.ప్రజలు ఆలోచించాలని కోరారు. అధికార పక్షం ప్రతిపక్షం తేడా లేకుండా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేస్తానని సర్పంచ్‌గా అవకాశాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తానని , ప్రతి వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మిస్తానన్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని నీతివంతమైన అభివృద్ధి ధ్యేయంగా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు ఉత్తమమైన కళాశాలాల్లో సీట్లు ఇప్పించేలా కృషి చేస్తారని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఆందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామప్రజలు ఓటు సద్వినియోగం చేసుకొని తనను గెలిపించాలని అభ్యర్థించారు.

## ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీడీవో వెంకయ్య



శంకర్ పల్లి, డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. ఆదివారం శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియామవళి ప్రకారం గ్రామానికి పంచాయతీ సర్పంచే పునాది లాంటిదని అన్నారు. గ్రామ ప్రజలకు అభివృద్ధి చేసే వ్యక్తిని ఎన్నుకునే విధంగా చెయ్యాలి తప్ప వ్యక్తిగత కక్షలకు దూరంగా ఉండాలన్నారు. గెలుపోటములు సహజమని భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని అందరూ కలిసిమెలిసి గా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతి సర్పంచ్ అభ్యర్థి ఒక ఏజెంటును నియమించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రచార సమయంలో గుర్తింపు కార్డును ఇస్తామని వాహనాల అనుమతిని తహసిల్దార్ లేదా సిఐలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం డబ్బులు పంచకుండా అదేవిధంగా వ్యక్తిగత ద్వేషాలకు పోవద్దని సూచించారు. మోకిలా సిఐ వీరబాబు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విగాథము కలకుండా ఎన్నికలు జరుపుకోవాలని అన్నారు. ఎవరు కూడా ఓటర్లను బెదిరించడం కానీ భయపెట్టడం అని చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచార రథం అవసరం అనుకుంటే తహసీల్దారు నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. మైకుల పర్మిషన్ కావాలంటే ఏసీపీ అడ్రస్ చేసుకుంటూ లెటర్ చేస్తే పర్మిషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ కోసం రెండు రోజుల ముందు 48 గంటలు ముందు దరఖాస్తు చేసుకుంటే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

## అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా : ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర): రాఘవపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని గెలిపించాని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం రాఘవాపూర్ లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29 కోట్లతో గండి రామారం రిజర్వాయర్ నుండి కెనాల్ నిర్మాణం పూర్తి చేసి రాఘవపూర్ బనాజీ చెరువు, ఊర చెరువు నింపి పంట పొలాలకు సాగు నీరు అందించినట్లు తెలిపారు. రాఘవపూర్ లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాఘవాపూర్ లో ఎస్సి కాలనీమీదుగా మీదికొండ వరకు బిటీ రోడ్డు కావాలన్న, సర్వీస్ రోడ్డు కావాలన్నా, సిసి రోడ్లు, కమ్యూనిటీ హల్లు, ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాసాని బొందయ్య, కందుల గట్టయ్య సర్పంచ్ అభ్యర్థి, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామియే శరణం అయ్యప్ప, ఘనంగా 18 పడుల మహాపడి పూజా మహోత్సవం

**జీడిమెట్లలో భక్తుల సందడి - పల్లక్కీ సేవలో నేతలు...**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర చౌరస్తా వద్ద ఉన్న టిఎన్ఆర్ సినిపోలీస్ మాల్ ప్రాంగణంలో తత్వ మసి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామివారి 18 పడుల మహా పడిపూజా మహోత్సవం భక్తి భావంతో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల నినాదాలతో, భజన మండళ్ల మంగళ నాదాలతో, స్వామి భజనల ప్రత్యేక ఘోషలతో అక్కడి పరిసరాలు శోభాయమానంగా మారాయి. విశేష సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజరై స్వామి వారి దర్శనం పొందారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ప్రత్యేకంగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి పడి పూజలో భాగమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అయ్యప్ప స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం చేకూరాలి అని వేడుకున్నారు. సమాజంలో భక్తి, శ్రద్ధతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి" అని తెలిపారు. తత్వ మసి సేవ సమితి నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై భక్తులు ప్రశంసలు కురిపించారు. సుచిత్ర ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో నిండిపోగా, భక్తులు స్వామి నామస్మరణతో ఆధ్యాత్మికానందాన్ని అనుభవించారు.

## సోమవారం(నేడు) ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు– 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహానికి ఓటర్లు బ్యాలెట్తో సమాధానం చెప్పాలి....



పెన్ పహాడ్, డిసెంబర్ 7 ( విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసి చివరకు 17 శాతం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని బీజేపీ సీనియర్ నాయకులు బైరెడ్డి లక్ష్మమ్మ రాంరెడ్డి దుయ్యబట్టారు. అనంతారం గ్రామంలో బిజెపి పార్టీ బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ పోటీచేయుచున్న మామిడి రేవతి పరంధములు కండువాలు కప్పి బలపర్చరు బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహానికి ఓటర్లు బ్యాలెట్తో సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ మామిడి రేవతి పరంధములు ఫుట్ బాలు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని బీజేపీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కట్ల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పుట్ట సతిష్,ధర్మారెడ్డి,మసుధారెడ్డి,బొల్లం కనకయ్య, సతిష్,ముత్తయ్య, సైదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండలంలో.. ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థులు



చేవెళ్ల,డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం కౌకుంట్ల, తల్లారం, దుద్దాగు, ముడిమ్యాల్ ఆలూర్, అంతారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున బలపర్చిన అభ్యర్థులు బార్లపల్లి మల్లారెడ్డి, ప్రసన్నశేఖర్, ఊరడి వెంకటేశ్, కసిరె విజయలక్ష్మి తదితరులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచే ఓటర్లను కలిసి గతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అవకాశం కల్పించండి అండగా వెన్నంటే ఉంటూ అభివృద్ధి చేస్తామని వారు ఓటర్లను కోరారు. తంగడిపల్లి, మడికట్టు గ్రామంలో అభ్యర్థి ఎలుగేటి శ్రీకాంత్‌రెడ్డి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఒక్కసారి అవకాశం ఇవ్వండని ఓటర్లను అభ్యర్థించాడు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, నియోజవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ స్వర్ణలతాదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

## అన్నారం సమస్యాత్మక గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



తుంగతుర్తి డిసెంబర్ 7( విజన్ ఆంధ్ర): తుంగతుర్తి మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన అన్నారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నేపథ్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసులు గ్రామంలోని ప్రధాన రహదారులపై కవాతు నిర్వహిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని నెలకొల్పారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని సీఐ నరసింహారావు తెలిపారు. ప్రచారం, పోలింగ్ సమయంలో అల్లర్లు లేదా అశాంతి సృష్టించే చర్యలను అసలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు కలిగించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి గ్రామంలో చట్టవ్యవస్థను పటిష్ఠంగా కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్, నూతనకల్ ఎస్ఐ నాగరాజు, సర్కిల్ పరిధిలోని మూడు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల తప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోకండి...

### అధికారపార్టీకి ఓటేద్దాం...అభివృద్ధికి బాటేద్దాం...
### నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నిర్మల్ డిసెంబర్ 7( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రంలోని సాలెవాడ-కె (పోపార్గామ్)సర్పంచ్ కండినెట్ చిక్రాం తులసిరం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిక్రాం తులసిరంకి మద్దతుగా ప్రచారం చేసి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరిన ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలి,

### నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహర్రావు...




నిర్మల్ డిసెంబర్ 7 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం గాయిద్ పల్లి, గోండుగూడ, తాటిగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటికి వెళ్లి ఆదివారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పాత మంచిర్యాలలో అయ్యప్ప పదునెట్టంబడి మహా మండల పూజ



మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 07,(విజన్ ఆంధ్ర): పాత మంచిర్యాల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పదునెట్టంబడి మహా మండల పూజ ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంలో దేవత చిత్రపటాలతో నగర సంకీర్తన నిర్వహించారు. విశ్వనాథ ఆలయ అర్చకులు సంగనభట్ల నరహరి శర్మ, అష్టకాల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప మండల పూజా మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మాజీ కౌన్సిలర్లు ఎర్రం తిరుపతి, బొలిశెట్టి సునీత కిషన్, పళ్ళ రాజన్న తోపాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తన ఎమ్మెల్యే నిధుల నుండి 25 లక్షలు ఇస్తున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ ప్రకటించారు. అయ్యప్ప గురుస్వాములు, కన్నె స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ సాగింది.

# ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రశంసాపత్రాలు



చేవెళ్ల,డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): నాచారం సెయింట్ పయిస్ 10వ డిగ్రీ అండ్ పీజీ మహిళా కళాశాల, తువక్కం ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) యూనిట్ 1,2 ఆధ్వర్యంలో చేవెళ్ళ మండల పరిధిలోని కమ్మెట, గొల్లపల్లి గ్రామాల్లో డిసెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఆదివారం చివరి రోజు కావడంతో కమ్మెట గ్రామంలోని రైతు వేదికలో వలంటీర్ల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు వలంటీర్ల సేవలను కొనియాడారు. అనతరం వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం యూనిట్ 1,2 అధికారులు జి.ప్రీతి, డాక్టర్ స్వప్నప్రియ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు (విద్యార్థులు) పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే భాద్యత మీది - అభివృద్ధి భాద్యత నాదీ !!

- ప్రజా ఆశీర్వాదంతోనే అధికారం సాధ్యం
- ఆలోచించి ఓటు వేయండి అధికారంలో ఉన్నాం..అభివృద్ధి చేస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
- నందిగామ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన.
- అప్పరెడ్డిగూడా,వీర్లపల్లి, వెంకమ్మగూడా, చేగూర్,అంతిరెడ్డిగూడా,నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రచారం
- నందిగామలో ఎమ్మెల్యే కు గజమాలతో ఘన స్వాగతం






నందిగామ:డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే భాద్యత మీదని - మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసే భాద్యత నాదని,ప్రజా ఆశీర్వాదంతోనే అధికారం సాధ్యమవుతుందని,ఆలోచించి ఓటు వేయండి అధికారంలో ఉన్నాం.. అభివృద్ధి చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదివారం నందిగామ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అప్పరెడ్డిగూడా,వీర్లపల్లి, వెంకమ్మగూడా,చేగూర్,అంతిరెడ్డిగూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నాయకులను,ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేసి అనేక ఇభందులకు గురిచేసారన్నారని గుర్తుచేశారు. ఈ స్థానిక ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండేవారిని ఎన్నుకోవలన్నారు.ఎమ్మెల్యే కు అనుకూలంగా వుండే సర్పంచ్ ను ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచులతోపాటు,వార్డు సభ్యులను గెలిపించుకొని మన గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందమన్నారు. అందరికి అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని,నేను ఎమ్మెల్యేగా కాకుండా ఒక సర్పంచ్ గా గ్రామాల అభివృద్ధికి పాటుపడట న్నన్నారు.గ్రామలలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని అన్నారు. అధికారంలో మన ప్రభుత్వం ఉన్నది కాబట్టి మన అభ్యర్థి గెలిస్తే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించకుండా ఇతరులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజలు ఒకసారి ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.గెలిచిన తర్వాత రెండు సంవత్సరాలలో ఇప్పటికే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,సిసి రోడ్లు,తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నేను బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులకు ఓటు వేసి గెపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీటీసీ బండారు చంద్రపాల్ రెడ్డి,పిట్టల రాములు, లింగం,కృష్ణ,నందిగామ ముఖ్యనేతలు,వార్డు అభ్యర్థి సభ్యులు,నాయకులు బాబర్ ఖాన్, రఘు,రవీందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి,ఇబ్రహీం, పసుల బుచ్చయ్య,మంకల శ్రీశైలం,మల్లేష్ సములయ్య,శేఖర్ గౌడ్,సతీష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇంగ్లీష్ బాషా పై నైపుణ్యం పెంచుకోవాలి

శంకర్ పల్లి, డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): పాఠశాల విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో, కొండకల్ ప్రభుత్వం పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లీష్‌పై ఒక నాలెడ్జ్ షేరింగ్ సెషన్ (కే ఎస్ ఎస్) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సెషన్‌లో 100 మందికి పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఐ బి ఎస్ హైదరాబాద్‌కు చెందిన క్లబ్ ఆఈనా, క్లబ్ స్పీక్ అప్ క్లబ్ అనలిటిక్స్‌కు చెందిన 22 మంది ఉత్సాహవంతమైన విద్యార్థి వాలంటీర్లు గాబు, హర్షిత్, హరి కీర్తనా, నమ్రత, అనురాగ్, హరి, స్పర్శ, నిఖిలా, మహేశ్వరి, హర్ష్, ఔధారా, చంద్రు, కావ్య, ఆశిష్ మరియు శివానివారి మార్గదర్శకత్వంలో ఈ సెషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల స్పోకెన్ ఇంగ్లీష్, పదసంపద, ప్రాథమిక వ్యాకరణం, వాక్య నిర్మాణం, చదివే నైపుణ్యాలు, అలాగే సంబంధాలపరమైన ఆత్మవిశ్వాసం పెంపుదలపై దృష్టి పెట్టింది. విద్యార్థులకు మరింత ఆసక్తరంగా, ఆనందంగా ఉండే విధంగా వర్డ్ గేమ్స్, స్టోరీ టెల్లింగ్, గ్రూప్ డిస్కషన్స్, ప్రొనన్సియేషన్ ప్రాక్టీస్, చిన్న పాత్రధారణలు వంటి కార్యకలాపాలు నిర్వహించబడినాయి. వాలంటీర్ విద్యార్థులు సులభమైన భాష, నిజజీవిత ఉదాహరణలు మరియు స్నేహపూర్వక సంభాషణ ద్వారా పాఠాలను వివరించగా, అన్ని తరగతుల విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌లోని ప్రాథమిక అంశాలను సులువుగా అర్థం చేసుకునేలా చేశారు. ప్రత్యేకంగా, భయపడకుండా మాట్లాడటానికి, ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరుచుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. కొండకల్ ప్రభుత్వం పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల విద్యా వికాసం కోసం వాలంటీర్ల చూపిన నిబద్ధతను ప్రశంసించారు. మొత్తం సెషన్‌లో పాఠశాలలో ఉత్సాహం, ఆసక్తి, మరియు సానుకూల విద్యా వాతావరణం నెలకొంది. ఈ నాలెడ్జ్ షేరింగ్ సెషన్ యువ విద్యార్థులను అవసరమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలతో శక్తివంతం చేయడంలో ఒక అర్థవంతమైన అడుగుగా నిలిచింది. అలాగే, విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే కమ్యూనిటీ ఎడ్యుకేషన్ కార్యక్రమాల ప్రాముఖ్యతను కూడా ప్రస్ఫుటం చేసింది. భవిష్యత్తులో ఇటువంటి విద్యా సేవా కార్యక్రమాలను కొనసాగించే సంకల్పంతో ఈ సందర్భన ముగిసింది.

# పాలకురాలిగా కాదు మీ ఇంటి సేవకురాలిగా వస్తా

- ఉంగరం గుర్తుకు మీ ఓటు వేయండి
- నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించండి
- ఎకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిట్టెపు నర్మదా మల్లారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : పదవీ ఆకాంక్ష నాకు లేదని ఎకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిట్టెపు నర్మదా మల్లారెడ్డి అన్నారు. మన ఊరు అభివృద్ధి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం నవాబుపేట మండల పరిధిలోగల ఎకమామిడి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి చిట్టెపు నర్మదా మల్లారెడ్డి విజన్ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్‌తో మాట్లాడారు. గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను కోరారు. పాలకురాలిగా కాకుండా మీ ఇంటి సేవకురాలిగా సేవ చేస్తానని చెప్పారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ ఎప్పటికీ మీ మనిషిగానే మసులుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమేనని ధీమా వ్యక్తం చేశారు. నా లక్ష్యం మాత్రం ఎకమామిడి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రథమ లక్ష్యమని తెలిపారు. అధికారం చలాయించడానికి నేను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆమె అన్నారు. ఆప్యాయంగా మిమ్మల్ని మీతో పాటు మీ కుటుంబ సభ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు.

# మన ఊరి అభివృద్ధి కోసం పని చేస్తా

- సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పించండి
- అధికారం కాదు ఆప్యాయత అనురాగాలు కావాలి
- కత్తెర గుర్తుకు ఓటు వేయండి
- బార్వాది మంజుల నరేందర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : మన ఊరు అభివృద్ధి కోసం రాత్రింబగళ్లు పనిచేస్తానని ఎకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బార్వాది మంజుల నరేందర్ రెడ్డి అన్నారు. గ్రామానికి సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆదివారం నవాబుపేట శ్రీ మండల పరిధిలోగల ఎకమామిడి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బార్వాది మంజుల నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం అభివృద్ధి చెందలేదని ఆమె ఘాటుగా స్పందించారు. గ్రామంలోని 8వ, 9వ, 10వ వార్డులలో మురికి కాలువలు నిండు గర్భిణీలలా తయారయ్యాయని ఆమె మండిపడ్డారు. గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీల నిర్మాణం పనులను చేపడుతామని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఓటరు దేవుళ్ళు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒక సభ్యురాలిగా మసులుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా లార్వాది రాఘవేందర్ రెడ్డి పురుషోత్తం చారి మహేష్ ముక్కురవి జనార్దన్ రెడ్డి యాదవ రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తా

- గ్రంథాలయాన్ని పునః ప్రారంభిస్తా
- గ్రామం అంతా అండర్ డ్రైనేజీ నిర్మిస్తా
- అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తా
- నారాయణపూర్ సర్పంచ్ అభ్యర్థి ఎన్నేపల్లి సుజాత ప్రహ్లాద రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర య ) : రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తానని ఎన్నేపల్లి సుజాత ప్రహ్లాద రెడ్డి అన్నారు. గ్రామ యువతకు నైపుణ్య శిక్షణ అందజేసి ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోగల నారాయణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నేపల్లి సుజాత ప్రహ్లాద్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఓటరు దేవుళ్ళందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎన్నెపల్లి సుజాత ప్రహ్లాద్ రెడ్డిని బలపరుస్తూ కత్తెర గుర్తుకు మీ అమూల్య ఓటు వేయాలని ఆమె కోరారు. గ్రామంలో గ్రంథాలయాన్ని పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని ఆమె చెప్పారు. సీసీ రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామములో అభివృద్ధి పనులు చేపడతానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. నారాయణపూర్ గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మించేందుకు కృషి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.


# తుంగతుర్తి అభివృద్ధికి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రవికుమార్ పిలుపు



తుంగతుర్తి డిసెంబర్ 7( విజన్ ఆంధ్ర): తుంగతుర్తి గ్రామ అభివృద్ధి కోసం తడకమళ్ళ రవికుమార్‌ను సర్పంచ్‌గా గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. నాలుగో నెంబర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి అనేక రంగాల్లో వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వాడలో కూడా కనీస నీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురికికాలువలు శుభ్రం చేయకపోవడం, వీధిలైట్లు అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామస్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రవికుమార్ చెప్పారు. "గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను. ఆశీర్వదించండి, ఆదరించండి" అంటూ ప్రజలను కోరారు. తర్వాత బీఆర్ఎస్ శ్రేణులు సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రవికుమార్ గెలుపు కోసం దేవుని దీవెనలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని రమేష్, గునిగంటి సంతోష్, బొంకూరి శ్యాంసుందర్, తడకమళ్ళ రాజు, బొజ్జ సాయికిరణ్, బొంకూరి మల్లేష్, వెంకన్న, రమేష్, అనిల్, వెంకటేష్, మధు, సాయి, గోపి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కరాటే టైగర్స్ దుమ్మురేపారు


### జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మెడల్స్ వరం




కోదాడ, డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): ఖమ్మం పట్టణంలో ఆదివారం సుమన్ ఫోటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30వ నేషనల్ ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో కోదాడ శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కోకో ఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఘన విజయాలు సాధించారు.క్లబ్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ కైవసం చేసుకున్నట్లు కోచ్ మాధవి లత తెలిపారు.క్లబ్ నుండి నిహార్, నిశాంత్, నోహిత్, ఈశ్వర్, అంజలి, శిరీష గోల్డ్ మెడల్స్ సాధించగా, గుణ సాయి, విజయ, రవళి సిల్వర్ మెడల్స్ అందుకున్నారు. అలాగే విక్రాంత్, వెంకట నిహాల్, నికిత బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలను కరాటే కింగ్, సినీనటుడు సుమన్, తెలంగాణ జూడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జల్లెల శ్రీనివాసరావు అందజేసి అభినందించారు.కోదాడ ప్రాంతంలోని విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందిస్తూ, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తున్న కోచ్ మాధవి లత సేవలను పలువురు ప్రశంసించారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులను కోదాడలో స్థానికులు అభినందించారు.

# గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యం....

### - 13వ వార్డు అభ్యర్థి పిల్లమారపు ప్రవీణ్...



రుద్రంగి, డిసెంబర్ 6 (విజన్ఆంధ్ర ): గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యామని రుద్రంగి గ్రామపంచాయతీ 13వ వార్డు అభ్యర్థి పిల్లల మారపు ప్రవీణ్ అన్నారు. శనివారం ఇంటింట తిరుగుతూ బీరువా గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే 13 వార్డు అభివృద్ధికై కృషి చేస్తానని నిస్వార్ధంగా పనిచేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారం సమాజ సే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 13 వార్డును అభివృద్ధి చేసి గ్రామంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతారని తెలిపారు.

# ఎన్నికల పర్వం -మద్యం మయం

**స్థానిక ఎలక్షన్ల జోరు మద్యం అమ్మకాలు జోరుగా షురూ**
**మద్యం వ్యాపారులకు మందు అమ్మకాలతో ఎక్కుతున్న డబ్బు నిషా..!**
**మద్యం వ్యాపారులకు ఎన్నికల కాలం కలిసి వచ్చినట్టే**
**మద్యం తరలింపుకు పెద్ద ప్లానే**
**బెల్టు షాపులు సైతం మస్తు బిజీ వైన వ్యాపారుల ఖాతా ఫుల్.. సర్పంచ్ అభ్యర్థుల జేబులు నిల్..**



కోదాడ, డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): ఎలక్షన్స్ అంటేనే మద్యం జాతర మొదలు అయినట్టు. మందు బాబులు తాగుతే వారికి మద్యం కిక్కు.ఇలా తాగిన ఓటరుకు మందు కిక్కు ఎక్కువైతే పార్టీల అభ్యర్థులకు కాలం కలిసొస్తున్న వైనం పలు సందర్భాల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఎన్నికల వేళా విశేషం ఏమో కానీ కాసుల రూపంలో మద్యం వ్యాపారులకు అమ్మి నోడికి అమ్మినంతగా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తుంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో సర్పంచ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలు ఈనెల 14 వ తేదీన నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఒకపక్క అభ్యర్థుల ఎన్నికల ప్రచార పర్వం మొదలు కావడంతో ఎన్నికల హడావిడి మొదలైంది. దింతో మద్యం వ్యాపారులకు డబ్బే డబ్బు ఇక కొదవ లేదంటూ పబ్లిక్ టాక్ మొదలయ్యింది..

**మద్యం వ్యాపారులకు ఎన్నికల లక్...**

**వరుస ఎన్నికలు కలిసి వస్తున్నాయా..!**

పల్లెలలో పంచాయతీ పోరు రసవత్తరంగా సాగుతుండడంతో ఎన్నికల ప్రచారం పర్వం వేళ మద్యం సుక్కకు కొదవ లేకుండా పోవడంతో వైన్ షాపులా జోరు..బెల్టు షాపుల దందా మొదలుపెట్టారు. దీంతో మద్యం వ్యాపారుల గల్లా పెట్టెలు నిండిపోతున్నాయి, సర్పంచ్ అభ్యర్థుల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. జరగబోయే పంచాయతీ పోరులో కొద్ది రోజులకు ముందుగానే పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు ఆయా పార్టీల ఓటర్లను, నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి మార్గంగా మద్యం ఆశ చూపించి కొందరు ఓటరు నాడిని పట్టాలని తాపత్రయపడుతున్నారు.

**అభ్యర్థుల దాబూ.. దర్జాలతో వైన్స్ వ్యాపారులకు.. ఇక తగ్గేదేలే**


అప్పో.. సప్పో చేసి సర్పంచ్ ఎన్నికల అభ్యర్థులు గెలుపు కోసం ఆరాటాలు పడుతున్న వేళ పలు ఆసక్తికర విషయాలు మన కంట పడుతూనే ఉన్నాయి.దీంతో మద్యం అమ్మకాలు ఎన్నికలవేళ ఉపు అందుకుంటున్నాయి. డబ్బులు పోయిన ఓటరు జారిపోకుడదని ఆనే విధంగా అభ్యర్థుల దర్జామాటలతో గెలుపు ధీమాతో మద్యంను గ్రామంలో ఏరులై పారిస్తున్నరు కొందరు నాయకులు.మద్యం సీసా పట్టుతో లిక్కర్ బిజినెస్ మేన్లకు బాటిళ్ల అమ్మకాలు జోరందుకున్నాయని చెప్పవచ్చు. కోదాడ నియోజకవర్గంలోని కోదాడ, అనంతగిరి, మునగాల, చిలుకూరు, నడిగూడెం, మోతే, మండలాలలో మొదలగు గ్రామపంచాయతీలు మొత్తం 109 వుండగా.. ఇలా ప్రతి మండలంలోని గ్రామపంచాయతీల వివరాలు పరిశీలిస్తే కోదాడ మండలంలో గ్రామపంచాయతీలు16 ఉన్నాయి. అనంతగిరి మండలంలో 20 గ్రామ పంచాయతీలు, చిలుకూరు 17, మునగాల 23, నడిగూడెం లో 16,మోతే 17 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.ఈ మేరకు ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవం దిశగా అడుగులు వేశాయి.అయిన కూడా మద్యం విక్రయాలు మాత్రం అడగడం లేదు ఓటు వేసి ఎన్నుకొక పోయిన ప్రాజాభిప్రాయం మేరకు అభ్యర్థి ఎన్నిక జరిగింది.ఇరు వర్గాల ఓటర్లు మధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం.

**నూతన మద్యం లైసెన్స్ దారులకు శుభారంభమే..**

జరుగుతున్న ఎన్నికలు నూతన మద్యం లైసెన్స్ దారులకు శుభారంభం అనే చెప్పాలి.వరుస ఎన్నికలు నూతన మద్యం వ్యాపారులకు కొదువ లేకుండానే కలిసివస్తుందనే చెప్పాలి. రెండేళ్లపాటు విక్రయాలకు లైసెన్స్ పొందిన వ్యాపారులు ప్రారంభంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలతో గ్రామాల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగే అవకాశాలు లేకపోలేదు. స్థానిక ఎన్నికలు మద్యం వ్యాపారులకు భారీగానే కిక్కు తేనున్నాయి. వరుస ఎన్నికలతో అమ్మకాలతో విచ్చల విడిగా ఉంటుందని ప్రచారం మాత్రం జరుగుతోంది. తొలుత సర్పంచ్ ఎన్నికలు తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగనున్నాయి.వీటి అనంతరం మున్సిపల్ ఎన్నికలు కూడా త్వరలోనే నిర్వహించనున్నారు. ఈ మేరకు మద్యం నిల్వలను వ్యాపారులు ముందస్తుగా సిద్ధం చేసుకుంటున్నారుని తెలుస్తుంది. ఏది ఏమైనా మద్యం అమ్మకాలకు శుభ చుచికంగా స్థానిక ఎన్నికల మొదలు కావడం వ్యాపారులకు లాభాలు జోరుగా వస్తున్నాయని చెప్పక తప్పదు.. ఇక మద్యం వ్యాపారులకు రెండేళ్ల పాటు ఉండే లైసెన్సు డిసెంబర్ 1 నుంచి మొదలవుతుండగా పంచాయతీ ఎన్నికలు కూడా ఇపుడే జరుగు తుండటంతో వారికి కలిసి వస్తుంది. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందు గానే మద్యం నిల్వలు ఉంచుకునేందుకు వ్యాపారులు సిద్ధమవు తున్నారు. పాత మద్యం షాపుల యజమానుల లైసెన్సు గడువు నవంబర్ నెలాఖరుతో పూర్తి అయింది. ఇక కొత్త లైసెన్సు దారులవి డిసెంబర్ 1 నుంచి మొదలై 2027 నవంబర్ చివరి వరకు ఉంటుంది. కొత్త లైసెన్సు దారులకు మద్యాన్ని కూడా నవంబర్ నెల 28 నుంచి కేటాయింపులు చేసినట్లుగా తెలుస్తుంది. దానికి అనుగుణంగా కోటాను రిలీజ్ చేసి డిసెంబర్ **1 నుంచి అమ్ముకునేందుకు అనుమతులు మంజూరు చేశారు.**

**కలిసి వస్తున్న ఎన్నికలు...**

ఈ యేడు మద్యం లైసెన్సులు వచ్చిన వారికి స్థానిక సంస్థల ఎన్నికలు లక్ రూపంలో కలిసి వస్తున్నాయి. ఈ ఎన్నికలు డిసెంబర్ నెలలో జరుగుతుండటంతో లైసెన్సు ఆరంభమైన నెల నుంచే వారికి కలిసి రానుంది. గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పరిషత్ ఎన్నికల సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా ఉండనున్నాయి. ప్రతి ఎన్నికల్లో మద్యం కొనుగోలు ఎక్కువగా ఉంటుంది. ప్రచారం ఉన్నన్ని రోజులు మద్యం వ్యాపారం జోరు కొనసాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ అనుచర వర్గం కోసం ముందుగానే మద్యాన్ని అందుబాటులో ఉంచే విధంగా కొత్త లైసెన్స్ దారులతో ఒప్పందాలు చేసుకుంటున్నారని విలేజ్ టాక్ వినపడుతుంది. ఎన్నికల ప్రచారంలో వార్డు, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసేవారు కనీసం పది రోజుల పాటు తమ అనుచర వర్గానికి మద్యాన్నిఅందించే అవకాశం ఉంది. మద్యం లైసెన్సులు వచ్చిన ఆరంభంలోనే ఈ ఎన్నికలు వస్తుండటంతో వారికి కలిసి వస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటి తర్వాత మున్సిపల్ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. వరుస ఎన్నికలు వ్యాపారులకు కలిసి వస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మద్యం అమ్మకాలు ఎక్కువగా జరుగనుం డటంతో ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. ఎక్కువ మొత్తంలో మద్యం నిల్వలు డిపోలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం..మొత్తంగా మద్యం లైసెన్సు దారులకు



ఈ ఎన్నికలు లక్ రూపంలో కలిసి వస్తున్నాయి..

**గ్రామ ఓటర్లకు తీరు మారాలి**

అసలు గ్రామపంచాయతీ ఎన్నికలంటే గ్రామ అభివృద్ధికి క్రియాశీలకమైన పాత్రను పోషించేవి ఎన్నికలు. సర్పంచ్ అభ్యర్థులు ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తే నిరాకరించడమే ప్రత్యామ్నాయ చర్య. మద్యానికి లొంగితే అది గ్రామ అభివృద్ధికి కుంటుపడే అవకాశం ఉంది.దీంతో ఆ ఓటర్లే అభివృద్ధికి ఆటంకాలుగా మారడం సబబు .ప్రతి ఓటరు నాయకుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తే బావుండు.

## అఖిల భారత రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలుగా జనపాల హైమావతి



కర్నూలు, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర) అఖిలభారత రెడ్డి సంఘం కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కర్నూలు నగరంలోని వెంకట రమణ కాలనీకి చెందిన జనపాల హైమావతిని రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగిం దన్నారు ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డికి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డికి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకట సుబ్బారెడ్డి కి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి పేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను రెడ్డి లకు చెందే విధంగా ప్రయత్నిస్తానని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సమస్యలను ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు

## కాంగ్రెస్ పార్టీ మద్దతు తో ఏకగ్రీవం అయిన వారిని సన్మానించిన ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



అలంపూర్ డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో గుడిదొడ్డి, రాజాపురం, కుర్వపల్లి, జడదొడ్డి , కిస్తాపురం ,గ్రామాల్లో టిటి సర్పంచులు టిటి దొడ్డి ఉప సర్పంచి ఏకగ్రీవ ఎన్నిక్కెయ్యరు.వారిని ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజలకు నచ్చి ఈరోజు ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు గెలిచిన అభ్యర్థులను గెలిపించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ రైతు బీమా రైతు భరోసా ఉచిత బస్సు రేషన్ కార్డులు అలాంటి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందుకున్నారని అన్నారు.

అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం వేణు సోంపురం, చిన్న తాండ్రపాడు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ప్రత్యేక జీవో తీసుకొచ్చామని, దానితోపాటు ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయించడం, తన స్వగ్రామమైన చిన్నతండపాడు గ్రామంలో ఉన్న పాఠశాలకి కోటి రూపాయలు మంజూరు చేయించడం, అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ భవనాలు లాంటి వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయని తెలిపారు. దురదృష్టవశాత్తు నేను ఓడిపోయినప్పటికీ నా అలంపూర్ ప్రజలను ఏనాడు ఓడిపోనివ్వనని సంపత్ కుమార్ అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అలంపూర్ శ్రేయస్సు కోసమే నేను నాటి నుంచి నేటి వరకు పోరాటం చేస్తున్నానని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లా మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఆల్రెడీ ఒకసారి నష్టపోయారని మళ్ళీ స్థానిక ఎన్నికల్లో వాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోయి వాళ్ళ గ్రామాలకు అభివృద్ధిని దూరం చేసుకోకూడదని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందితే ఆ గ్రామాలకు సంపత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం తాను చేసిన కృషి అంతా కాదని విద్య వ్యవస్థను అట్టడుగు స్థాయి వాళ్లకు కూడా అందాలని ఆనాడు డిగ్రీ కళాశాలను ఏడు రెసిడెన్షియల్ స్కూళ్లను, బీసీ హాస్టల్ ని తీసుకురావడం జరిగిందని, విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి చదువుకున్నవాడిగా నేను చాలా కృషి చేశానని ఇంకా చేస్తాను అని సంపత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, ఐజా మండల అధ్యక్షులు కురువ జయన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకపురం రాముడు, పట్టణ అధ్యక్షులు మదుకుమార్ (న్యాయవాది),మద్దిలేటి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి 1,00,335/- రూపాయలు విరాళం



కాణిపాకం, డిశంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం – 1,00,335/– రూపాయలు, (చెక్కు) దాత రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## కాణిపాకం వినాయకుని దర్శనానికి పోటెత్తిన అయ్యప్ప భక్తులు



కాణిపాకం, డిశంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి ఆలయం నందు ఆదివారం సెలవు దినం కావడంతో పోటెత్తిన భక్తుల రద్దీ, అయ్యప్ప స్వామి భక్తులతో కిక్కరించిన కాణిపాకం ఆలయం మాడా విధులు, భక్తులకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.

## సర్పంచ్ గా అవకాశమిస్తే.. గ్రామాభివృద్ధికి కీలకమవుతా

కల్లూరు డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర): పోటీ పడడమంటే అభివృద్ధి కోసం పడాలి. కానీ అవసరమైన వ్యవహారాల కోసం కాకూడదని మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం పంచాయతీ నందు సర్పంచ్ బరిలో ఉన్న వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అవసరాలను గుర్తించి పనిచేస్తానని అన్నారు. గ్రామంలో కోతుల బెడద విపరీతంగా ఉందని వాటితో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సర్పంచ్ గా అవకాశం ఇస్తే శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. అవసరమైతే ప్రభుత్వ సహకారంతో అధికారుల సూచన మేరకు గ్రామం చుట్టూ సోలార్ సిస్టం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. స్వచ్ఛమైన మంచినీటి ఏర్పాటుకు అవసరమైన వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని డైరీ ఫామ్ యాజమాన్యాల సలహాలు మేరకు రైతులకు చేయూతగా ఉంటానని తెలిపారు. గతంలో తమ ఆధ్వర్యంలోనే గ్రామంలో 90% సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రామాలయ నిర్మాణంలో భాగస్వాములమైనామని అన్నారు. ప్రస్తుతం అవకాశం కల్పిస్తే గ్రామంలో పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపడతానని తెలిపారు.

## టిటి దోడ్డి సర్పంచుగా బి అర్ యస్ అభ్యర్థి ఎద్దుల రాముడు ఎకగ్రీవంగా ఎన్నిక



అలంపూర్ డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని తోత్తినోనిదొడ్డి సర్పంచుగా బి అర్ యస్ పార్టి సినీయార్ నాయకులు ఎద్దుల రాముడు ఎకగ్రీవంగా ఎన్నికయ్యరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను సర్పంచుగా ఎన్నుకున్నందుకు వారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు.సదా గ్రామ అభివృద్ధికి కట్టుబడి సేవా చేస్తానని తెలిపారు.

## కాణిపాకం దేవస్థానం పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి కి ఘన సన్మానం





కాణిపాకం, డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులుగా చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, మొరుంపల్లి పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం కాణిపాకం దేవస్థానం నందు అభినంద సభలో పాల్గొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి దంపతులను ఐరాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు దుస్సాలవతో, పూలమాలలతో, బోకోలుతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కానిపాకం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నన్ను ఎంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, వినాయక స్వామి వారి సన్నిధిలో సేవ చేసే అదృష్టాన్ని ఆ భగవంతుడు నాకు వరంగా ఇచ్చారని, దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, లోకేష్ బాబు కి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ కి, ఐరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడుకి, కాణిపాకం పాలకమండలి చైర్మన్ మణి నాయుడుకి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్ బాబుకు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాణిపాకం నందు వైభావంగా ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారికి మరియు సభ్యులకు ఆత్మీయ అభినందన సభ






కాణిపాకం, డిశంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం నందు ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారికి మరియు సభ్యుల ఆత్మీయ అభినందన సభ అత్యంత రంగ రంగ వైభవంగా దేవస్థానం అతిథి గృహం దగ్గర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ బోత్ హరి ప్రసాద్, వర్ణికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్మన్ హేమలత, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, బోర్డు సభ్యులు నియోజకవర్గ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెల 8 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : డిసెంబర్ నెల 8 వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయ 8.12.2025 వ తేదీన ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహి స్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ చ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

**అక్రమంగా దుకాణాలను మూసివేయాలని బెదిరించిన ఐదుగురిపై కేసు నమోదు.**
**చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరికి లేదు.**
**ఎలాంటి సమస్యలకైనా పోలీసుల దృష్టి లోకి తీసుకురావాలి.**
**ఇదే సంఘటనలో ఇరు వర్గాలపై కేసులు నమోదు.**
**ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు**



ఇచ్చోడ,డిసెంబర్ 07,(విజన్ ఆంధ్ర): మొదటి కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ. నిందితుడి వివరాలు 1) జంగిలి లస్మయ్య s/o లస్మయ్య. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని సిరిచేల్మా గ్రామం నందు రాత్రి 8:30 గంటల సమయంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగిస్తున్న సమయంలో నిందితుడు జంగిలి లస్మయ్య అక్కడ ఉన్న వారిని కులం పేరుతో మరియు అంబేద్కర్ను దూషించడంతో నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండారి రాజు తెలియజేశారు. ఈ ఘటనపై ఈరోజు నిరసన వ్యక్తం చేస్తూ కొందరు వ్యక్తులు బలవంతంగా దుకాణాలకు చేరబడి అక్రమంగా వాటిని మూసి వేయడం జరిగింది. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు ఐదుగురిపై రెండవ కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరికి లేదని, ఎలాంటి అవసరమైన డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల జీవన విధానాన్ని అడ్డంకులుగా అంతరాయం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.


# సత్ఫలితాలు ఇస్తున్న షీ టీం అవగాహన కార్యక్రమాలు

**షీ టీం అవగాహనతో రెండు బాల్యవివాహాల నిలిపివేత**
**మావల మండలంలో జరిగిన ఘటన**
**షీ టీం సభ్యులకు స్వచ్ఛందంగా సమాచారం అందజేస్తున్న విద్యార్థులు**
**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**
**షీ టీం ఇన్చార్జ్ బి సుశీల**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 07, (విజన్ ఆంధ్ర) శనివారం ఉదయం ఆదిలాబాద్ షీ టీం బృందం మావల మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు బాల్య వివాహాలపై, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, విద్యార్థినుల పట్ల జరుగు అఘాయిత్యాలపై, అవమానాలపై, వేధింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆదిలాబాద్ షీ టీం బృందం ప్రతీ రోజు జిల్లాలోని హాట్ స్పాట్స్ లు మహిళల పట్ల జరుగు నేరాలను అదుపు చేస్తూ, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలను సందర్శిస్తూ యువతులకు మహిళలకు విద్యార్థినిలకు నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తుంది. ఇందులో భాగంగానే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఒక పాఠశాల లో అవగాహనలో విద్యార్థులకు తమ పాఠశాల స్నేహితురాలు ఇద్దరూ విద్యార్థులకు బాల్యవివాహాలు నిశ్చయమైన విషయాన్ని తెలియజేయడంతో, వెంటనే అప్రమత్తమైన షీ టీం బృందం విద్యార్థినుల వివరాలను తెలుసుకొని, జిల్లా సి డబ్ల్యూ సి వారి సమక్షంలో, విద్యార్థినిల కుటుంబ సభ్యులకు బాల్యవివాహాలను చేయడం నేరమని అవగాహన కల్పించడంతో, చైతన్యవంతులైన తల్లిదండ్రులు బాల్య వివాహాలను నిలిపివేయడం జరిగింది. . షీ టీం సభ్యులు అవగాహన చేపట్టడంతో విశేష స్పందన వస్తుందని, షీ టీం బృంద సభ్యుల అవగాహన కార్యక్రమంలో సత్ఫలితాలు లభిస్తున్నాయని, ఈ విషయంపై షీ టీం బృంద సభ్యులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా మారిన శ్రీనగర్ కాలనీ పార్క్

## అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి ఆవిరైన ఆహ్లాదకరం



అల్వాల్, డిసెంబర్7, (విజన్ ఆంధ్ర): పార్క్ లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు గుక్క తిప్పుకోకుండా అభివృద్ధి జపం చేస్తుంటారు..కానీ వాస్తవానికి అభివృద్ధి అనేది నీటిపై రాతలు గానే మిగిలింది.దీనికి చక్కటి ఉదాహరణ అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ నగర్ కాలనీ లో వెల్ఫేర్ అసోసియేషన్ పార్క్. ఈ పార్క్ అధికారుల నిర్లక్ష్యానికి, పాలకులు పట్టింపు లేని ధోరణికి నిదర్శనం అధ్వాన్నంగా కనిపిస్తుంది. పేరుకు పార్క్ ఉన్నా, నిర్వహణ లోపం ఇక్కడ కొట్టిచ్చిన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. పార్క్ కు ఉన్న గేట్లు విరిగి పోయాయి. కూర్చుందాం అంటే బల్లలు లేవు. పక్కనే స్కూలు ఉండడంతో పిల్లలు ఆడుకోవాలంటే ఇక్కడ పిల్లలకు కు సంబంధించిన ఆటవస్తువులు ఏవీ ఈ పార్క్ లో ఏర్పాటు చేయలేదు. పార్క్ చాలా అధ్వానంగా ఉందని,దీనిని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పిల్లల తల్లిదండ్రులు జిహెచ్ఎంసి అధికారులకు చాలాసార్లు చెప్పినా ఏటువంటి ఫలితం లేదని, ఇకనైనా పార్క్ ను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, డిసెంబర్ 7, (విజన్ ఆంధ్ర):మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభి వృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. తన కృషి ఫలితంగా మల్కాజిగిరి సఫిల్ గూడ ఆర్‌యూబీ మంజూరు కావడంతో ఆదివారం డివిజన్ మాజీ కార్పొరేటర్ నిర్గొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో సఫిల్ గూడ రైల్వే స్టేషన్ సమీపంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని స్థానికులు పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మల్కాజిగిరిలో ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలు, ఏటీసీ అదనపు రోడ్లు, యుపీహెచ్ సీ ల నిర్మాణం, కోర్టు బిల్డింగ్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాల అభివృద్ధి, అలాగే బ్రాహ్మణ కమ్యూనిటీకి ఒక ఎకరం స్థలం కేటాయింపు, గౌతమ్ నగర్ 5 ఎంఎల్ డీ రిజర్వాయర్ నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సఫిల్గూడా, బలరాంనగర్, కృష్ణ నగర్, దేవి నగర్, సీతారామనగర్, చాణక్య పురి కాలనీల వాసులతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి,.మండల్ రాధ కృష్ణ, కిషోర్ సింగ్,రామకృష్ణ,సోమ్ సుందర్,మర్గేష్,శ్రీనివాస్ గౌడ్,గోపాల్ సింగ్,వెంకటేష్ ఆర్మీ,అద్వైత్ కుమార్,సంతోష్,సజయ్,రవీంద్ర,పి.ఎస్. శ్రీనివాస్,గణేష్,సుధా,సతీష్,కోటేష్,శ్రీకాంత్,కిరణ్,రాజేష్ గౌడ్,వేణు యాదవ్,నవీన్,రజని గౌడ్,జ్ఞానేష్,ఇబ్రహీం,శ్రీకాంత్ యాదవ్,హేమంత్ పటేల్,హేమంత్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మా కాలనీ అభివృద్ధికి సహకరించిన మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు

## శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ కమిటీ




అల్వాల్, డిసెంబర్ 7, (విజన్ ఆంధ్ర): ఓల్డ్ ఆల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైవ్ పూర్తి అయినందుకు సహకరించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆదివారం ఓల్డ్ ఆల్వాల్ కాలనీ కార్యాలయంలో బి.నాగేశ్వరరావు అధ్యక్షతన నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తమ కాలనీలో డ్రైనేజీ లైవ్ పూర్తి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. తాము అడిగిన వెంటనే అల్వాల్ లోని తమ కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం కాలనీలో సిసి రోడ్లు కావాలని, ప్రజా పాలనలో భాగంగా గతంలో రిప్రజెంటేషన్ చేశామని ఇకనైనా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీని శుభ్రంగా ఉంచుకుని ఒకరికొకరు సహకరించుకోవా లని, కమిటీ ఎన్నికలు ఈనెల 21వ తేదీన నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్ రావు, ఉపాధ్యక్షులు సాయిరాంగౌడ్ ,కోశాధికారి నారాయణ, భాస్కర్ గౌడ్ అనిల్ లింగారెడ్డి శివ ప్రసాద్ రవిశంకర్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# గట్టు మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



గద్వాల డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన గ్రామాలలో జడ్పీ మాజీ చైర్పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరితమ్మ ప్రచారం నిర్వహించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకొని అభివృద్ధి చేసుకుందామని, ఆ గ్రామాల ప్రజలకు సరితమ్మ సూచించారు. పదేళ్ల టిఆర్ఎస్ పరిపాలనలో అక్రమాల అవినీతికి పరిపాలన సరిపోయిందని అభివృద్ధి జరగలేదన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,జమ్మిచేడు ఆనంద్,బాలకృష్ణ నాయుడు, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,జనరల్ సెక్రటరీ యేసు, ఓంకార్,కుమ్మరి శేఖర్, తదితరులు ఉన్నారు.

# కేయూ విద్యార్థులకు పురుగు ల టిఫిన్స్.. విద్య కోసం వచ్చి తిండి కోసం యుద్ధం..



వరంగల్ జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 07(విజన్ ఆంధ్ర) : విద్య కోసం వచ్చిన వారు.. టిఫిన్, భోజనం కోసం కోట్లాడే పరిస్థితి కాకతీయ యూనివర్సిటీ లో నెలకొంది. నిన్న చపాతి కోసం విద్యార్థులు కష్టపడితే ఇయ్యాల టిఫిన్ కోసం వెళ్ళిన విద్యార్థులకు పరుగుల టిఫిన్ వడ్డించారు. అదివారం యూని వర్సిటీ మెస్ ఉప్మాలో పురుగులు ప్రత్యక్షమయ్యాయి. ఇదేంటి అని విద్యార్థులు వెళ్లి యూనివర్సిటీ మెస్సు వారిని అడిగితే, అది ఎక్కడి నుంచి వచ్చిందో మాకు తెలియదన్నారని వాపోయారు. భోజనం కోసం విద్యార్థులు ఎంతగా ఇబ్బందులు పడుతున్న, యూనివర్సిటీ యాజమాన్యంలో చలనం రావడం లేదని మండిపడ్డారు.

# పాలకునిగా కాదు మీ ఇంటి సేవకునిగా వస్తా

**- కత్తెర గుర్తుకు మీ ఓటు వేయండి**
**- నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించండి**
**- పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గురు వరప్రసాద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : పదవీ ఆకాంక్ష నాకు లేదని పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గురు వరప్రసాద్ అన్నారు. మన ఊరు అభివృద్ధి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి గురు వరప్రసాద్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను కోరారు. పాలకునిగా కాకుండా మీ ఇంటి సేవకునిగా సేవ చేస్తానని చెప్పారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ ఎప్పటికీ మీ మనిషిగానే మసులు కుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమేనని ధీమా వ్యక్తం చేశారు. నా లక్ష్యం మాత్రం పీరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రథమ లక్ష్యమని తెలిపారు. అధి కారం చలాయించడానికి నేను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆయన అన్నారు. ఆప్యాయంగా మిమ్మల్ని మీతో పాటు మీ కుటుంబ సభ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

# పొలన్నకు 42,300/- ఆర్థిక సహాయాన్ని అందజేసిన గద్వాల సోషల్ రెస్పాన్స్ బులిటీ టీం సభ్యులు





గద్వాల డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన పొలన్న కొన్ని నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం బాధపడుతూ కర్నూల్ లోని ప్రయివేట్ సంజీవని ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితుల నిమిత్తమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మిత్రుల ద్వారా తెలుసుకున్న గద్వాల సోషల్ రెస్పాన్స్ బులిటి టీం సభ్యులు పొలన్న నివాసానికి చేరుకొని 42,300/- రూపాయలను స్వయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పొలన్న కుటుంబ సభ్యులు టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంలో టీమ్ సభ్యులు మహేష్,సంజీవ్, బెంజమేన్, వెంకట్రాముడు, షకీల్, ఈశ్వర్, ఎస్. ఆంజనేయులు, అశోక్,రిటైర్డ్ మెంట్ ఆర్మీజవాన్ మై.రాముడు,ఎస్. రాజానందం పాల్గొన్నారు.

# పులికొండ అందాలను, ప్రకృతి సౌందర్యాన్ని తిలకించిన విద్యార్థులు



ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): వన దర్శిని కార్యక్రమంలో భాగంగా పులుగుండాల ఎకో–టూరిజం ప్రకృతి సహజ సిద్ధమైన సౌందర్య ప్రదేశం ను సందర్శించిన జెడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట విద్యార్థులు పర్యావరణ శాస్త్రం మరియు స్థానిక ఆవరణ వ్యవస్థపై అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహించిన 'వన దర్శిని' విద్యా కార్యక్రమంలో భాగంగా, ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు డిసెంబర్ 6న పులి గుండాల ఎకో–టూరిజం ప్రకృతి సహజ సిద్ధమైన సౌందర్య ప్రదేశాన్ని సందర్శించారుపర్యావరణ పరిశీలన మరియు అభ్యాసం ఈ క్షేత్ర పర్యటన పులి గుండాల చెరువు పరిశీలనతో ప్రారంభమైంది. విద్యార్థులు నీటి వనరులు మరియు వాటి పర్యావరణ ప్రాముఖ్యతను అధ్యయనం చేశారు. అనంతరం సమీపంలోని శివాలయాన్ని సందర్శించి, ప్రకృతికి మరియు స్థానిక సంస్కృతికి ఉన్న అనుబంధాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ క్రింది ముఖ్యమైన అంశాలను నేర్చుకున్నారు: నేల కోత,నేల తేమ శాతం నీటి నిల్వ నిర్వహణ ట్రెక్కింగ్ మరియు ఎకాలాజికల్ సర్వే పాలపిట్ట వాచ్‌టవర్: విద్యార్థులు వాచ్‌టవర్ వరకు చిన్న ట్రెక్కింగ్ చేసి, అక్కడి నుండి పులి గుండాల చెరువు అందాలను మరియు వివిధ రకాల పక్షులను వీక్షించారు. 1 కి.మీ. నేచర్ ట్రెక్: ఈ నడకలో విద్యార్థులు స్థానిక వృక్ష, జంతుజాల సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ రకాల పక్షులు మరియు సీతాకోకచిలుకలను పరిశీలించారు. ముఖ్యంగా, వన్యప్రాణులను సంరక్షించాల్సిన అవసరం గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఇలాంటి 'వన దర్శిని' ఎకో–టూరిజం మరియు పర్యావరణ విద్యా కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడమే కాకుండా, వన్యప్రాణుల సంరక్షణ మరియు సహజ వనరుల పరిరక్షణ పట్ల అవగాహన, బాధ్యతాయుత భావనను యువతలో నిర్మించడంలో ముఖ్యమైనవి అని ఆయన పేర్కొన్నారు. పులి గుండాల ఎకో–టూరిజం ప్రకృతి సహజ సిద్ధమైన సౌందర్య ప్రదేశాన్ని సందర్శించిన ZPHS ఎర్రగుంట విద్యార్థులు చూపిన ఉత్సాహం, భవిష్యత్ తరాలను ప్రకృతి, జీవవైవిధ్యాన్ని గౌరవించేలా తీర్చిదిద్దడంలో మంచి నిదర్శనం అని డి.ఎఫ్.ఓ అభినందించారు.

# కోహెడ పంచాయతీ ఏకగ్రీవం

**బిజెపి నేత అమూల్య రాజశేఖర్ ఒక్కరే నామినేషన్.**
**గ్రామానికి రూ.10 లక్షల నిధులిస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.**
**బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన పీచుపల్లి ఏకగ్రీవ సర్పంచ్.**
**త్వరలోనే పీచుపల్లి, కోహెడ గ్రామాలకు వస్తానని బండి సంజయ్ వెల్లడి.**
**కేంద్ర నిధులతో ఆయా గ్రామాల అభివృద్ధి చేస్తానని హామీ.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందో ఆ గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుతో గ్రామస్తులంతా కలిసి బీజేపీ గ్రామ శాఖ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్ భార్య అమూల్య రాజశేఖర్ ను సర్పంచ్ గా ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. అమూల్య రాజశేఖర్ సైతం గ్రామాభివృద్ధి కోసం తన వంతుగా రూ.9 లక్షలు అందజేశారు. దీంతో అమూల్య రాజశేఖర్ మినహా ఇతరులెవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో కోహెడ్ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది.

మరో విషయం ఏమిటంటే....సరిగ్గా పక్షం రోజుల క్రితం అమూల్య రాజశేఖర్ ప్రసవించింది. అయినప్పటికీ గ్రామస్తుల సూచన మేరకు సర్పంచ్ గా నామినేషన్ వేశారు. సరిగ్గా మూడు రోజుల క్రితం అమూల్య ప్రసవించింది. గ్రామస్తులంతా కలిసి ఎన్నిక ఏకగ్రీవం చేయడంతో కొద్దిసేపటి క్రితం రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి కరీంనగర్ కు వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను శాలువా కప్పి సన్మానించిన బండి సంజయ్ కోహెడకు త్వరలోనే రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులను అందజేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సామ రాజిరెడ్డి సైతం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సామరాజిరెడ్డిని శాలువా కప్పి సన్మానించిన సంజయ్ ఇచ్చిన మాట మేరకు ప్రోత్సాహక నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే కోహెడతోపాటు పీచుపల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులు కూడా చేపడతానని హామీ ఇచ్చారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి, గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : కసిపాక లక్ష్మీ శంకర్




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర ): కొత్తపల్లి మండలం ఇరుకుల గ్రామపంచాయతీ కి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను, నా గుర్తు కత్తెర గుర్తు భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఇరుకుల గ్రామ ప్రజలకు కసిపాక లక్ష్మి శంకర్ కోరారు. ఆదివారం వారు మాట్లాడారు.. ఇరుకుల గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, లక్ష్మీ నరసింహ స్వామికి మెట్ల మార్గాన్ని నిర్మిస్తానని, యువతకు గ్రంథాలయాన్ని నిర్మిస్తానని, గ్రామ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు ఐకెపి కి ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం ఇప్పిస్తానని, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన కసిపాక లక్ష్మి శంకర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామ ప్రజలను కోరారు. కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికై సేవకురాలిగా కృషి చేస్తా: అనంతారం గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి నీల లావణ్య

## స్వతంత్ర అభ్యర్థి విన్నూత రీతిలో ఎన్నికల ప్రచారం




పర్వతగిరి. డిసెంబర్ 05 (విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామ ఓసి మహిళా రిజర్వ్ కావడంతో సర్పంచ్ పదవికి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తునట్లు నీల లావణ్య ప్రకటించారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించినట్లు.అనంతారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థిగా జోరుగా ప్రచారం చేస్తూ ప్రచారంలో ముందు ఉన్నారు. అధికారం కోసం కాదు –అభివృద్ధి కోసం అని ఓ యువత మేలుకో నీ ఊరిని కాపాడుకో, అని గ్రామ ఓటర్లకు తన మ్యానిఫెస్టో లో ఉన్న ఐదు సంవత్సరాలు ఇంటిపన్ను నల్లా పన్ను మాఫీ గెలిచిన పదిరోజుల్లోనే వాటర్ ప్లాంట్ బాగు చేయిస్తాను అని వివరించారు "అవినీతి లేని పాలన చేయడంలో నాకు దమ్ము ఉంది –డబ్బులు తీసుకోకుండా ఓటు వేసే దమ్ము మీకు ఉందా? విన్నూత రీతిలో ఎన్నికల ప్రచారం చేసుకుంటూ స్వతంత్ర అభ్యర్థి మాట్లాడుతూ నిరంతర ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని అభివృద్ధికై సేవకురాలిగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు మీ విలువైన ఓటును బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించగలరు అని పేర్కొన్నారు.

## ఇచ్చోడ మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



ఇచ్చోడ, డిసెంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా టీఎస్ యుటిఎఫ్ ఇచ్చోడ మండల నూతన కమిటీని జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా రూపవత్ శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా మేరపట్ల రాజేందర్ ని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ. భూమన్న.ఉపాధ్యక్షురాలు – అంబికా,కోశాధికారి. యం. మల్లేష్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక జిల్లా ఎన్నికల పరిశీలకులుగా అశోక్ మరియు కిష్టన్న వ్యవవహరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శివన్న శ్యామ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన బి.ఆర్.ఎస్. పార్టీ తాజా మాజీ జెడ్పిటిసి

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి , గంద్రత్ సుజాత**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 07,( విజన్ ఆంధ్ర) ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ జెడ్పిటిసి నల్ల వనిత –రాజేశ్వర్ లు, వారితో పాటు ముఖ్య నాయకులు మోసిన్, దోసలి సంతోష్, కలగటు గంగన్న, సునీల్, ఎరా గంగన్న, రొడ్డ ప్రదీప్ తో పాటు దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి , గంద్రత్ సుజాత లు వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు వరాల జల్లు కురిపించడంతో పటు, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు.

## బోరిగామ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆసిఫ్



ఇచ్చోడ ,డిసెంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని బోరిగామా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆసిఫ్ పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా అందరి సూచన మేరకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తన గుర్తు ఉంగరం గుర్తు అని బోరిగామ గ్రామ నివాసిని కాబట్టి గ్రామపంచాయతీలో ప్రతి సమస్యను చేశానని గ్రామస్తులు నన్ను ఆదరించి ఉంగరం గుర్తు కే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలోని ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

## సర్పంచిగా శేఖర్ ను గెలిపించండి: ఎంపీ మల్లు రవి



తెలకపల్లి, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర): తెలకపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి కొమ్ము చంద్రశేఖర్ ను సర్పంచిగా గెలిపించాలని ఎంపీ మల్లురవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు యువకుడైన చంద్రశేఖర్ చదువుకున్న మంచి వ్యక్తి అని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని ఎంపీ మల్లురవి తెలిపారు అదేవిధంగా ఆదివారం మండల కేంద్రంలో అభ్యర్థి చంద్రశేఖర్ వెంట తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ గెలుపు కోసం పాండు పేపర్



నిర్మల్ డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నన్ను గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించండి గ్రామంలోని ఆడబిడ్డ పెండ్లికి ఐదు వేలు ఇస్తా, గ్రామ ప్రజలకు బాండ్ పేపర్ రాసిస్తా అంటూ హామీలుతో వినూత్న రీతిలో ప్రసారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మూల శ్రీధర్ గౌడ్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండ లంలోని బీర్నంది గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీచేస్తున్న అభ్యర్థి. ఆయన సాధారణ ఎన్నికల్లో వివిధ పార్టీలు మేనిఫెస్టో ప్రకటించినట్టుగానే, గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఆ గ్రామ ప్రజలకు తానే స్వయంగా మేనిఫెస్టో తయారు చేసి వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నాడు. తాను గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధి చేస్తానని ఇందుకోసం బాండు పేపర్ రాసి హామీ ఇస్తున్నట్లు ఆయన మేనిఫెస్టోలో ప్రకటించారు. యాదవుల మల్లన్న గుడి కోసం రెండు గుంటల భూమి, ప్రతి ఆడబిడ్డ పెండ్లికి 5 వేల రూపాయలు, పేద వారు చనిపోతే 5 వేల రూపాయలు, విద్యార్థులకు గ్రంథాలయం, అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని కరపత్రం ద్వారా ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నాడు.

# కాంగ్రెస్ పార్టీలో కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

**పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ శ్రేణులు**

**కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపు**

**పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం నిరాలలో బీజేపీకి షాక్ తగిలింది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం మాజీ బీజేపీ యంపీటీసీ చౌదరి వైష్ణవి చంద్రకాంత్ తో పాటు వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి డిఎస్పీ శర్మ, అడ్వకేట్లు కాప్సే రవి,రాహుల్ వాఘ్మారే, డాక్టర్ కిరణ్ కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్ రూరల్ మండలం కుంభఝురి శివఘాట్ నుండి సర్పంచ్ అభ్యర్ది బీఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు. ఆయన తో పాటు పెద్ద సంఖ్యలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. వీరితో పాటు జైనథ్ మండలం బాలాపూర్ సర్పంచ్ అభ్యర్ది రావుత్ అచ్యుత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందకు వచ్చిన అందరికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలు , అభివృద్ధి కంది శ్రీనివాస రెడ్డి సేవాగుణం, అందరిని కలుపుకుపోయే తత్వం చూసి పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ .. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర, దేశ ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతో గ్రామాలన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అన్ని గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్దులను గెలిపించుకోవాలని అందరు విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎప్పుడు ఎలాంటి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని అందరం కలిసి గ్రామ సమస్యలను పరిష్కరించుకొని అభివృద్ధి దిశగా పయనింప చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, మునిగెల విటల్,,చరణ్ గౌడ్ ,లోక ప్రవీణ్ రెడ్డి,పోరెడ్డి కిషన్, శ్రీలేఖ, ఆవుల వెంకన్న,కొండూరి రవి,దిలీప్,మనోజ్,నర్ర విఠల్,తమ్మల చందు,నారాయణ రెడ్డి,నరేష్,లంక సుదర్శన్, సంటెన్న,సాగర్,రఫీక్,భాస్కర్ ,తుకారం,ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ అనుకుంటున్నారా! అదిపొరపాటేమద్యం మత్తులో ఓటర్



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా అన్ని గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల సైరన్ మోగుడంతో సర్పంచ్ లతోపాటుగా వార్డు మెంబర్లు సైతం పోటీ చేయడంతో అన్ని గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది ఈ క్రమంలో సిద్దిపేటకు నూతనంగా పోలీస్ కమిషనర్ గా వచ్చిన విజయ్ కుమార్ రావడంతో జిల్లాలో ముందుగానే సిట్టింగ్ షాపులన్నీ మూతపడ్డాయి దీనితో గ్రామాలలో ఉన్న మహిళలందరూ సంతోషపడ్డారు కానీ సర్పంచ్ ఎన్నికలఎన్నికల నేపథ్యంలో మద్యం బెల్ట్ షాపుల్లో తాగేది పోయి నేరుగా సర్పంచ్ గ్రామ వార్డు మెంబర్లు మద్యాన్ని పంచడం గ్రామాల్లో సందడిగా మొదలైంది. ఉదయం లేదు సాయంత్రం లేదు రాత్రి లేదు సర్పంచి పోటీ చేసే వ్యక్తులు నుండి మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతున్న చాప కిందినీరుల ఎవ్వరికి కనబడకుండా పోలీసుల కళ్ళు కప్పి మద్యం సీసాలను పంచుతున్నారు గతంలో బెల్ట్ షాపులు ఉండేవి బెల్ట్ షాపులు బందు చేసినారు కానీ జిల్లాలో కొన్ని కొన్ని గ్రామాలలో నేరుగా పంపిణీ చేయడంతో జిల్లాలో జనాలంతా మద్యం మొత్తంలో తూగుతున్నారు. కానీ ఎలక్షన్లు మొదలవగానే నేరుగా పోటీ చేస్తున్న అభ్యర్థులే తెచ్చి ఓటరుకు పంచుతున్న వైనం ఎలక్షన్లో ఇట్లాంటి కార్యక్రమాలకు పోలీసు యంత్రాంగం అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకున్నట్లయితే మద్యం పంపకాలు జరగవని జనాలు భావిస్తున్నారు అన్ని గ్రామాలలో నిలబడ్డ సభ్యులు జనాలను ప్రలోభ పెట్టడానికిమద్యంపంచుతూ అసలు గుర్తులే రాలేదు అప్పుడే మద్యం పంపకాలు మొదలైనవని. నూతనంగా లైసెన్సుల్ పొందిన వైన్ షాపులు బార్ షాపులో యొక్క అమ్మకాలు కేంద్రాల్లోభారీఅమ్మకాలుఉండటంతో వీరిని అదృష్టం వరించింది. జనాలు అనుకుంటున్నారు. లేకుండా మద్యం బాటిల్ పంచడం మూలంగా తాగినడి రోడ్డుపై వేలపడ్డాడు మీరు ఈ దృశ్యంలో చూడవచ్చు అటు ప్రభుత్వము గానీ ఇటు పోలీస్ యంత్రాంగం గాని మద్యం నిషేధం కొరకుతీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సర్పంచిగా పోటీ పోటీ చేస్తున్న వివిధ గ్రామాల యొక్క అభ్యర్థులు నిర్దాక్షిణ్యంగా మద్యంతోనే గెలుస్తామనేది వారి యొక్క నమ్మకం. కానీ వారి గెలుపునకు డబ్బులు మద్యం ఏ మాత్రం సరిపోదని కేవలం అభ్యర్థుల గతంలో చేసిన పనుల పైన వారి యొక్క సేవల పైన ఆధారపడి ఉంటుందని ఓటర్లు ఏది ఏమైనా ఈసారి జిల్లా మొత్తంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అన్ని గ్రామాలలో పోటీ చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో హరీష్ రావు కంచుకోటగా ఉన్న గ్రామపంచాయతీలు వీరికి అనుకూలంగా ఉంటాయా ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ అనుకూలంగా ఉంటాయా వేచి చూడాల్సిందే

## ములుగులో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ..



ములుగు డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్ర రామాలయ ప్రాంగణంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, ఆదిమద్యాంతరహుడు, సహస్ర కోటి సూర్యకాంతి తేజోమయుడు, శబరిగిరి నివాసుడు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి కి మహా దివ్య పడిపూజ, నవ విధ అభిషేకములు,18 కలశాల మహా పడి పూజోత్సవ కార్యక్రమం ఆదివారం ఆరుద్ర నక్షత్రమందు అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తమండలి ములుగు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీశ్రీశ్రీ దేవేశ మిశ్రా గురు స్వామి కరకమలాల చేత అవిఘ్నంగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమము ఉదయం 8.30 గంటలకు మాల ధారణ అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన పట్టణ ప్రధాన రహదారి, ప్రధాన వీధుల వెంబడి అంగరంగ వైభవంగా 150 మంది స్వాములతో ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం మహా పడిపూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్ వి పి సూర్య చంద్ర కళ పూజలో పాల్గొనగా తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# పరమశివుడికి మహా జలాభిషేకం





ములుగు డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలో శివుడి జన్మ నామమైన మార్గశిర ఆర్ధ నక్షత్రం రోజున నగరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. నాయకపు వాడ నుండి ఉదయం 6: 00 గంటలకు చేదబావి నుండి కలశాలకు నీరు తీసుకొని ఘనంగా శివ భక్తులు జల కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో నంది, పరమశివుని అభిషేకం చేసే ప్రతిమలు ఎద్దుల బండి రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ రహదారి పై భక్తులు కోలాట నృత్యాలు ప్రదర్శిస్తూ కలశాలతో శివనామ స్మరణ చేస్తూ పర్వశించిపోయారు. జిల్లా కేంద్రంలో పురవీధుల గుండా నిర్వహించిన ర్యాలీ అనంతరం నగరేశ్వర స్వామి ఆలయానికి భక్తులు చేరుకున్నారు. ఎంతో అత్యంత ప్రీతికరమైన ఈ రోజున శివయ్యకు భక్తులు ఓం నమశ్శివాయ అంటూ నినదీస్తూ గర్బ గుడాలో శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న శివ భక్తులకు శివాలయ ఉత్సవ కమిటీ తీర్థప్రసాదాలు అందించారు. భక్తి,శ్రద్ధలతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమరోగింది. సుమారు 800 మందికి పైగా శివ భక్తులు పాల్గొనగా వారికి అన్ని రకాల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. ఆర్ధా నక్షత్రంలో బోళా శంకరుడు శివతాండవం చేస్తుండగా జలాభిషేకం చేసిన భక్తులు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈరోజు శివనామ స్మరణ చేస్తూ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎంతో పుణ్యం కలుగుతుందని ఘటాభిషేకం చేసిన భక్తులకు ఆయురారోగ్యాలతో కోటి పుణ్యాలు చేసిన మోక్షం, కలుగుతుందని ఉత్సవ కమిటీ వారు తెలిపారు. మార్గశిర అర్ధా నక్షత్రంలో శివుడు ఆనందంతో ఉంటాడని ఆ సమయంలో శివయ్య చేసిన నృత్యం సృష్టి, స్థితి, లయ, ద్రోహం, అనుగ్రహం అను ఐదు శక్తులకు ప్రత్యేకమైనదని ఆరోజు శివనామ స్మరణ చేసిన పుణ్యాలు వస్తాయని భక్తుల నమ్మకం.

# సాయి ఈశ్వరచారి మృతికి సంతాపం

**బహుజన కులాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ**

మల్కాజిగిరి, డిసెంబర్ 7,( విజన్ ఆంధ్ర): బిసి రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వరచారి మృతికి సంతాపం తెలుపుతూ శనివారం రాత్రి బహుజన కులాల చైతన్య వేదిక ఆధ్వ ర్యంలో సంతోషిమాత నగర్ లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సంతోషి మాత చౌరస్తా నుండి వినాయకనగర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం లో బహుజన కులాల చైతన్య వేదిక వ్యవస్థాపకులు వగ్గు చంద్రశేఖర్ రావు, బహుజన నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, కరణం గోపి,ఉడుత నవీన్, జీడి నవీన్ గౌడ్, కిరణ్, కాసర్ల నాగరాజు, చిందం హరి, జోగు శ్రీనివాస్, సంతోష్,



పిట్టల భాస్కర్,పేర్ని ఆంజనేయులు, చుక్క సుధాకర్, సంపత్, లక్ష్మణ్, ఈశ్వర్, మధు, మహేష్, వివేక్, రవి తదితరులు పాల్గొన్నారు

## కొత్త రవీందర్ గీసిన సాంప్రదాయ కళా ఖండానికి గుర్తింపు





ములుగు డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుని కుంచె నుంచి జాలువారిన చిత్రం ప్రతిష్ఠాత్మక మైన ఒంగోలు ఆర్ట్ ఎగ్జిబిషన్ " ఆర్ట్ ఫెస్ట్" 2025 కి ఎంపికవగా కళాయజ్ఞ సృష్టికర్త ప్రముఖ చిత్రకారుడు శ్రీ ఏలూరి శేష బ్రహ్మం ఆధ్వర్యంలో ఈనెల 03,04,05 తేదీలలో హైదరాబాద్ జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్ యూనివర్సిటీ నెహ్రు ఆర్ట్ గ్యాలరీ మాసబ్ ట్యాంకులో నిర్వహించారు .ఈ ప్రదర్శన భారత దేశ సాంప్రదాయ గృహాలు అనే అంశంపై జరగగా సాంప్రదాయ గృహాన్ని గీచి యూనివర్సిటీలో ప్రదర్శించారు . రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 100 మంది చిత్రకారులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా రవీందర్ చిత్రం ప్రదర్శనకు ఎంపిక కావడం తనకెంతో గర్వకారణమనీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చివరి రోజున కళాకారులందరినీ ప్రముఖ చిత్రకారులైన శేష బ్రహ్మం, రచయిత సుబ్బు ఆర్.వి, కందుకూరి రమేష్ చేతుల మీదుగా సాంప్రదాయ గృహ చిత్రకారుడు కొత్త రవీందర్ కు ప్రశంసా పత్రం , మేమేంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## 'మత్తుతో జీవితాలకు ముప్పు'





ములుగు డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలకు ముప్పు వాటిల్లుతుందని మోటివేషనల్ స్పీకర్ ఎస్ ఎమ్ యాదవ్ వెల్లడించారు. ములుగు జిల్లా లోని వైద్య కళాశాలలో సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాల పై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. వైద్య విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా జీవితం బుగ్గి పాలవుతుందన్నారు. అనారోగ్యపు సమస్యలు పెరుగుతాయని వారు తెలిపారు. అన్ని విధాలుగా అనర్థాలు అధికమవుతాయని వివరించారు. ఇదే క్రమంలో , సైబర్ నేరాలపై అవగాహన ,ఆర్థిక వ్యవహారాల్లో ఏవిధంగా ఉండాలి ,మత్తు పదార్థాలు రవాణా చేసినా, సేవించినా, విక్రయాలు చేపడుతున్న సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ , సూపరిడెంట్ ప్రొఫెసర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలు మతసామరస్యానికి ప్రతీకలు

**దుండిగల్‌లో రెండు కొత్త మస్జిద్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్**

**ప్రతి వర్గానికీ సమాన గౌరవం ప్రార్థనా మందిరాల ఏర్పాటు ద్వారా అభివృద్ధికి కొత్త దిశ**



దుండిగల్, డిసెంబర్ 7: (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలు మతసామరస్యానికి నిలయాలుగా మారుతున్నాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద్ అన్నారు. నూతనంగా నిర్మించిన మస్జిద్–ఎ–మెహబూబున్నిస బేగం, మెహబూబా అక్తారి మస్జిద్లను ఆదివారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ "డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో నివసించే ప్రతి వర్గం ప్రజల మనోభావాలను గౌరవించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పారు. మతసామరస్యంతో ముందుకు సాగాలన్న ప్రభుత్వ భావనను దృష్టిలో ఉంచుకుని ప్రతి సముదాయంలో ప్రార్థనా స్థలాలకు ప్రత్యేక స్థలాలను కేటాయిస్తున్నాం అన్నారు. సామరస్యమే సమాజ అభివృద్ధికి బలస్తంభం" అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, స్థానికులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ నయ్యర్ సాబ్, ఎం. రాహత్ అలీ, షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం..



అలంపూర్ డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు జాతీయ రహదారిపై అనంతపురం నుండి హైదరాబాద్ కు 27 మంది ప్రయాణికులతో వెళుతున్న ట్రావెల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది.అతి వేగంతో బస్సు ముందు ఓ కారు ఓవర్ టేక్ చేయడంతో ట్రావెల్ బస్సు అదుపు క్రమంలో రహదారి పక్కన రక్షణ ను ఢీ కొట్టుకుంటూ రోడ్డు కిందికి దూసుకెళ్లి చెట్టును ట్రావెల్ బస్సు తాకి ఆగిపోయింది.బస్సు కున్న డోర్ పూర్తిగా లాక్ అవడంతో ఎమర్జెన్సీ డోర్ నుండి ప్రయాణికులు బయటకు వచ్చేశారు. అదివారం తెల్లవారుజామున ఘటన చోటుచేసుకుంది.

# మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది కొరత, ప్రజల ఇబ్బందులు సమస్యను పట్టించుకోని ఉన్నతాధికారులు

మల్కాజిగిరి, డిసెంబర్ 7, ,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో ఎక్కడి పనులు అక్కడే అన్న చందంగా మారింది. గత ఇరవై రోజుల నుంచి స్వయంగా సబ్ రిజిస్టర్ రెడ్డిపల్లి శ్రీకాంత్ ప్రజలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిమగ్నమై, అతనే ప్రజల ఈ కె వై సి తీసుకోవటం, చెక్ లిస్ట్ వంటి పనులు చేయటం జరుగుతుంది. నూతనంగా ఉప్పల్ కార్యాలయం నుంచి మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ఉద్యోగి మహేష్ తన పనులను సకాలంలో చేయక పోవడంతోకాలయాపన చేస్తూ, అటు ప్రజలకు వెంటనే ఇవ్వవలసిన ఈసి, సిసి, మార్కెట్ విలువల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వకుండా వారిని రెండు రోజులుగా తిప్పు కుంటున్నాడని పలువురు వాపోతున్నారు. దీనిపై సబ్ రిజిస్ట్రార్ కి ఫిర్యాదు చేయగా, అతడు(మహేష్) కొత్తగా ఇక్కడికి వచ్చాడు, సమయం పడుతుందని సమాధానామివ్వడం ఇది మరీ విడ్డురంగా ఉందని, వారి పని తీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. మరోపక్క సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ, సీనియర్ అసిస్టెంట్ కు ఆరోగ్య సమస్య వల్ల తన విధులను పూర్తి చేయలేక పోవటం బాధాకరంగా ఉందని, అందుకే అన్ని బాధ్యతలు తనే చేపట్టి రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు పూర్తి చేస్తున్నానని చెప్పారు. ప్రతి రిజిస్ట్రేషన్ కు 2 గంటల సమయం పడుతుందని, ఇలా అయితే స్లాట్ పద్ధతి ఎందుకు ఉందని ప్రజల తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు స్లాట్ విధానం మొదలైతే, సబ్ రిజిస్టర్ మాత్రం 11:30 గంటలకు కార్యాలయానికి రావటం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. అడిగే వారు లేఖపోవడంతో ఇక్కడ వారి ఇష్టారాజ్యంగా మారిందని, మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయ సబ్ రిజిస్ట్రార్ రెడ్డిపల్లి శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే పేరుకుపోయిన ఈసీ, సిసి, పాత, కొత్త మార్కెట్ విలువల తో పాటు, వివాహ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం నాలుగైదు రోజుల జాప్యం జరుగుతుంద ని, రిజిస్ట్రేషన్ పూర్తయినా దస్తావేజులు కూడా మూడు రోజుల తర్వాత స్కానింగ్ చేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ఇకనైనా ఈ సమస్యపై జిల్లా రిజిస్టార్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవసరమైనంత సిబ్బందిన భర్తీ చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్లన్నీ తగిన సమయంలో పూర్తి చేయాలని, వృద్ధులు, ఎన్ఆర్ఐ, వివిఐపి వ్యక్తులు కోరుతున్నారు. కొన్ని సమయాలలో కార్యాలయ సిబ్బంది తమ ఈకేవైసీ రావటం లేదని, వివిధ రకాల సమస్యలు చూపిస్తూ గంటల తరబడి తమను ఇబ్బందుల కు గురిచేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన ప్రకారం రిజిస్ట్రేషన్ కార్యకలాపాలలో సులువైన ఆలంబన తెచ్చామని పలికే రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు స్వయంగా మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చి చూస్తే, అప్పుడు అర్థం అవుతుంది ఇక్కడ పరిస్థితి. ఇకనైనా జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్టర్ చొరవ తీసుకొని మల్కాజిగిరి కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ తమ విధులైన ఈసి, సిసి, వివాహ, మార్కెట్ విలువలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఇచ్చేవిధంగా ఆదేశాలు జారిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలి..

హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర ): గ్రామీణ రహదారులపై తిరిగే వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలని ప్రజలు పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నారు. మోటార్ సైకిళ్ళు, ఆటోలు ప్రధానంగా ఎల్.ఈ.డి లైట్లు తో రావడంతో ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్ళల్లో ఫోకస్ పడి దారి కనిపించక ప్రమాదాలకు దారితీస్తుంది.కనీసం లైట్లకు డిమ్ము కొట్టరు.ఆటోలకు సెంటర్లో ఒక్కటే ఎల్ఈడి లైట్ పెడతారు. దూరంగా వచ్చే వాళ్ళకి అది ఆటోనా,టూవీలరా తెలియదు. లైట్ ఎదుగా వచ్చే వాహనదారుల ముఖం మీద పడుతుంది. వాళ్ళకు ఎటుపోవాలో దారి తెలియదు . అలాగే కొన్ని మోటర్ సైకిళ్ళకు సెంట్రల్ లైట్ కాకుండా రెండు వైపులా మరో రెండు ఎల్ఈడి లైట్లు పెట్టడంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు దానిని గుర్తించడం కష్టంగా ఉంటుంది. డివైడర్లు ఉన్న జాతీయ రహదారులపైనే ఇటువంటి వాహనాలకు తిరగటానికి సౌకర్యం ఉంటుందేమో గాని మనలాంటి గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి




"అందమైన" రహదారులపై తిరగటం ప్రమాదాలకు కారణం అవుతోంది. ఈ లైట్లు ఫోకస్ కి ఎదురుగుండా గొయ్యిందో ,కంప చెట్లు ఉన్నాయో లేక స్పీడ్ బ్రేకర్ ఉందో కూడా తెలియదు. ఒక్కొక్క సారి దారి కనబడక రోడ్డు పక్కన కంప లోకి పోతున్నారు .ఈ పరిస్థితుల్లో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చందమామ మీద పరిశోధనలకు భూగోళం నుంచి పంపించిన రోవర్లు క్షేమంగా తిరగ గలుగుతున్నాయి కానీ మహాఘనత వహించిన మన గ్రామీణ ప్రాంతాల రహదారులపై ప్రయాణం చాలా కష్టంగా ఉంది..అందులో చీకటి పడితే క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేదాకా నమ్మకం లేదు. కనుక ఈ దశలో పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకొని పట్టణంలోను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై ఎల్.ఈ.డి లైట్లతో ఏ విధమైన వాహనం తిరగకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు....

# వంగర అభివృద్ధికి యువశక్తితో ముందుకు వస్తున్న గిన్నారపు విజయ

**- యువత, మహిళలు, రైతులు అందరికీ చేరే అభివృద్ధి దిశగా విజయ్య అజెండా**

**- సేవతో వచ్చిన విశ్వాసం అభివృద్ధితో ఇవ్వబోయే భవిష్యత్తు విజయ్య వాగ్దానం**

విజన్ ఆంధ్ర డిసెంబర్ 07 భీమదేవరపల్లి: వంగర రాజకీయాల్లో కొత్త శక్తిగా ఎదుగుతున్న గిన్నారపు విజయ గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తున్నారు. బీద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలు పూర్తిచేసుకుని, ఉపాధి హామీ పథకంలో ఐదేళ్లపాటు గ్రామానికి సేవలందించిన అనుభవం ఆమెను ప్రజల మధ్య మరింత చేరువ చేసింది. గత పాలకవర్గంలో కీలకపాత్ర పోషించిన తన భర్త అనుభవం, తనలో ఉన్న సేవాభావం ఇవి రెండూ కలసి వంగర అభివృద్ధికి కొత్త దిశ చూపగల నాయకత్వంగా ఆమెను నిలబెడుతున్నాయి. గ్రామ బస్టాండ్ అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, మినీ ఫంక్షన్ హాల్, అంబులెన్స్ సదుపాయం, మంచినీటి బావులు–వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు, వరద నివారణ కాలువలు, వీధిదీపాలు, పారిశుద్ధ్య



కార్యక్రమాలు, పాఠశాలల పునర్వైభవం, యువత కోసం గ్రంథాలయం–వైఫై సదుపాయాలు, క్రీడా మౌలిక వసతులు, పేదల కోసం ప్రమాద భీమామొత్తం 25 అంశాల సమగ్ర కార్యాచరణ ఆమెను ప్రజల ఎదుట స్పష్టమైన ప్రణాళికతో నిలబెడుతున్నాయి. ముఖ్యంగా గ్రామానికి వచ్చే ప్రతి నిధి లెక్కను ప్రజా సభల్లో వెల్లడి చేస్తానన్న విజయ హామీ, ఆమెలోని పారదర్శకతను ప్రజల ముందుంచుతోంది. సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేయాలన్న సంకల్పం ఆమె నాయకత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తోంది.వంగర మారాలి అభివృద్ధి స్పష్టంగా కనిపించాలి ప్రతి ఇంటికి ప్రగతి చేరాలి అన్న ఆశయంతో విజయ ముందుకు రావడంతో గ్రామ రాజకీయాల్లో కొత్త ఆశాజ్యోతి వెలుగొందుతోంది.

# యువత ప్రశ్నించాలి

హైదరాబాద్ బ్యూరో చీఫ్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రంలో నేడు గ్రామాల్లో యువత చాలా బిజీ బిజీగా ఉంది. ఒకరు ఎన్నికల్లో పోటీ చేస్తే, మరొకరు పక్కన ఉండి గ్యాంగులు పెట్టి పోటీని కుదుపు చేస్తున్నారు.ఈసారి ఎన్నికల్లో యువకులంతా ఎక్కడో ఒక్కో క్యాంపులో, ఏదో ఒక గ్రూప్‌లో, ఏదో ఒక పార్టీ లో మునిగిపోయారు. రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో నూతన ఒరవడిని సృష్టించాల్సిన యువతను మాత్రం రాజకీయ పార్టీలు తమ అనుచరుల




ద్వారా కొత్త వైన్స్ టెండర్లు వేసి ఇంటి మధ్యలోనే సెటప్ చేస్తున్నాయి.ఇందు గలదు అందు లేదు అన్న సందేహం లేకుండా పాఠశాలలు, ఆలయాల ముందు ఎక్కడచూసినా వైన్‌షాప్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. అయినా ఎందుకీ దౌర్భాగ్యం? అని నిలదీయాల్సిన యువత మాత్రం మత్తులో ఊగుతూ స్వార్థపూరిత రాజకీయ నాయకుల కబంధహస్తాల్లో కీలుబొమ్మలుగా మారుతున్నది. ఇది చాలా బాధాకరం. ఇటీవల మేడ్చల్ జిల్లాలోని ఒక కాలనీ మధ్యలో వైన్స్ ఏర్పాటు చేస్తే అక్కడి రిటైర్డ్ ఉద్యోగులు, తల్లిదండ్రులు మాత్రమే వైన్‌షాప్‌కు వ్యతిరేకంగా పోరాటం చేశారే తప్ప ఒక్క యువకుడు కూడా దీనిపై స్పందించలేదు.అంటే మన భవిష్యత్ ఆశాకిరణాల రూపురేఖలు చాలా దయనీయంగా మన కండ్లముందు మెదులాడు తున్నాయి. కాబట్టి మన యువత ఎటు వైపు వెళుతోందనేది ఒక్కసారి ఆలోచించాల్సిన సందర్భమిది. ఒకప్పటి సాయుధ పోరాట గడ్డ మనది. నిజాంను ఎదిరించి, వేలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నేల. ఒకప్పుడు ఇంటికొకరు పిడికిలి బిగించి భూమి కోసం, హక్కుల కోసం పోరాడిన ప్రాంతం. ఆ పోరాటం వల్లే నేడు మనకు భూమి వచ్చింది. కానీ, ఇప్పుడు పేదల భూములు కార్పొరేట్ కంపెనీలకు, ఫార్మా కంపెనీలకు, ఓఆర్ఆర్, ట్రిబుల్ఆర్ పేరుతో లాక్కుంటున్నా ప్రశ్నిస్తున్నామా? లేదా అనేది యువత ఒకసారి ఆలోచించాలి. యువతరం శిరమెత్తితే సాధించలేనిదంటూ ఏదీ లేదు.మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ నుంచే మొదలైంది.ఈ ఉద్యమం యావత్ దేశాన్ని కదిలించింది. పోరాడి సాధించుకున్న రాష్ట్రం ఏదైనా ఉన్నది అంటే అది మన తెలంగాణ మాత్రమే. ఓయు కేంద్రంగా,ఆర్ట్స్ కాలేజీ మెట్లపై విద్యార్థులు దేశంలో, రాష్ట్రంలో జరిగే అన్యాయాల మీద ప్రశ్నించేవారు, అనేక పోరాటాలు చేసేవారు.కానీ ఈ మధ్యకాలంలో ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని వీసీ సర్క్యులర్ కూడా జారీ చేశారు. అంటే ప్రశ్నించే గొంతులను నొక్కాలనే పాలకుల విధానం మనకు తేటతెల్లమవుతుంది.మన యువతలోనూ ప్రశ్నించేతత్వం రోజురోజుకూ తగ్గిపోతోంది.సాయుధ పోరాట గడ్డ అయిన మన ప్రాంతం ఇలాగే ఉంటే రేపటి మన తరం ఏమవుతుందో యువకులంతా అంతర్మథనం చేసుకోవాలి.ఒకప్పుడు గ్రామాల్లో, కాలేజీల్లో యూత్ గ్రూపులు జాతీయ నాయకుల పేర్లతో సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. సమస్యలపై ఉద్యమాలు చేసేవారు.కానీ, నేడు యూత్ నాయకుల ఫొటోల కోసం, పోటీ కోసం, బర్త్‌డే బ్యానర్ల కోసం మాత్రమే పరుగులు తీస్తున్నది. నాయకులు, సినిమా హీరోల పుట్టినరోజు కార్యక్రమాలను పండుగలా చేస్తున్నాయి. కానీ నిజంగా చూస్తే నేడు మన ఇంటి సమస్యలు,విద్య, నిరుద్యోగం పండుగలా కనిపిస్తున్నాయా? కాబట్టి ఈ సమయంలోనే యువత ప్రశ్నించాలి.మన విద్య కోసం,మన వైద్యం కోసం,మన ఉపాధి కోసం ఇప్పుడు యువత పోరాడకపోతే రేపు మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కావున రేపటి తరాల కోసం,మన హక్కుల కోసం యువత మళ్లీ ప్రశ్నించాలి.మళ్లీ పోరాడాలి.మళ్లీ సంఘటితం కావాలి.ఇది మనందరి బాధ్యత.మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

## నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల డిసెంబర్ 7(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో మోసపోయామని, మరోసారి సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ గోసపడొద్దని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు.అదివారం గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం కె.టీ.దొడ్డి,కుచినెర్ల,కొండాపురం, గట్టు మండలం బల్గెర గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమై,దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో కొన్న దాన్యానికి ఇప్పటికీ బోనస్ ఇవ్వ కుండా మోసం చేసిందని,యూరియా బస్తాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండేళ్లుగా నిరుద్యోగులను మోసం చేస్తున్నదన్నారు.తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యరులను గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు.మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో బుద్ది చెప్పాలని ఓటర్లను కోరారు. 11వ తేదీన గురువారం జరిగే సర్పంచ్ ఎన్నికల్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా,బాసు గోపాల్, సామెలు,రాజు,నల్లారెడ్డి, మద్దిలేటి,తిమ్మారెడ్డి,బెంజ్ మాన్,చిన్న సంతు, ఆనందు,శాంతప్ప,పెద్ద సామేలు,రవి,నరసింహులు,రాజు,వెంకటేష్,వీరేష్,అంజి మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకుల్ల గ్రామానికి సేవ చేస్తా నన్ను గెలిపించండి అభ్యర్థి మహమ్మద్ సర్వర్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో డిసెంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఇరుకుల గ్రామానికి మహమ్మద్ సర్వర్ అను నేను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశాను. లేడీస్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇరుకుల గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి. సేవ చేసి చూపుతానని ఇరుకుల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ సమస్య అయినా మీ పెద్ద కొడుకుల సమస్యను పరిష్కరిస్తా. ప్రజలకు అందుబాటులో ఉంటానని మహమ్మద్ సర్వర్ తెలిపారు. ఆదివారం అభ్యర్థి మహమ్మద్ సర్వర్ మాట్లాడుతూ..... రెండుసార్లు సర్పంచిగా పోటీ చేశాను.



కొద్ది ఓట్ల తేడాతో నేను ఓడిపోయాను. ఇప్పుడు నాకు మరోసారి అవకాశం ఇరుకుల గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చింది. ఒక్కసారి అవకాశం ఇవ్వండి భారీ మెజార్టీతో నాకు గ్రామ ప్రజలు లేడీస్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పేరుపేరునా ప్రతి ఒక్కరికి నమస్కరిస్తూ విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. నేను ఓడిపోయినప్పటికీ ఎప్పుడు ప్రజల్లోనే ఉంటూ గ్రామానికి గత ప్రభుత్వ హయాంలో అనేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయించాను. మాజీమంత్రి గంగుల కమలాకర్ అండతో ఇరుకుల గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయించానని తెలిపారు. రెండు కోట్ల రూపాయల సిసి రోడ్లు గ్రామంలో చేయించానని అన్నారు. సంఘ భవనాలు , ఇరుకుల నుండి ఎలా బోతారానికి ఐదు కోట్ల రూపాయలు తారు రోడ్డు మంజూరు చేయించాను అన్నారు. ఇరుకుల నుండి చామనపల్లి వరకు ఐదు కోట్ల మంజూరు చేయించానని తెలిపారు. ఓడిపోయినప్పటికీ ప్రజల సేవ చేస్తూ సుమారు గత ప్రభుత్వ హయాంలో 20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి అనేక అభివృద్ధి పనులు చేయించాలని ఇప్పుడు అవకాశం వచ్చింది. ఇరుకుల గ్రామ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అనేక అభివృద్ధికి తోడ్పడుతానని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల్లో ఉంటూ అందరి సమస్యలు పరిష్కరిస్తానని ఒక్క అవకాశాన్ని ఇవ్వండి . ఇరుకుల గ్రామ ప్రజలు లేడీస్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇరుకుల గ్రామ ప్రజలకు మీ యొక్కమహమ్మద్ సర్వర్ గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరుకు పేరుపేరునా నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు గురుకుల గ్రామ ప్రజలు నన్ను గెలిపించండి, మీ కుటుంబంలో సభ్యుడిగా నన్ను ఆదరించండి. అని మొహమ్మద్ సర్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కోహెడ మండలంలోని విజయ్ నగర్ కాలనీ పంచాయతీ ఏకగ్రీవం

**బీజేపీ నేత అమూల్య రాజశేఖర్ ఒక్కరే నామినేషన్**

**గ్రామానికి రూ.10 లక్షల నిధులిస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన పీచుపల్లి ఏకగ్రీవ సర్పంచ్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం విజయ్ నగర్ కాలనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది.ఏ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందో ఆ గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు ఇస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపుతో గ్రామస్తులంతా కలిసి బీజేపీ గ్రామ శాఖ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజశేఖర్ భార్య అమూల్య రాజశేఖర్ ను సర్పంచ్ గా ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. అమూల్య రాజశేఖర్ సైతం గ్రామాభివృద్ధి కోసం తన వంతుగా రూ.9 లక్షలు అందజేశారు. దీంతో అమూల్య రాజశేఖర్ మినహా ఇతరులెవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో విజయ్ నగర్ కాలనీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. మరో విషయం ఏమిటంటే సరిగ్గా పక్షం రోజుల క్రితం అమూల్య రాజశేఖర్ ప్రసవించింది. అయినప్పటికీ గ్రామస్తుల సూచన మేరకు సర్పంచ్ గా నామినేషన్ వేశారు. సరిగ్గా మూడు రోజుల క్రితం అమూల్య ప్రసవించింది. గ్రామస్తులంతా కలిసి ఎన్నిక ఏకగ్రీవం చేయడంతో కొద్దిసేపటి క్రితం రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి కరీంనగర్



కు వచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను శాలువా కప్పి సన్మానించిన బండి సంజయ్ విజయ్ నగర్ కాలనీ పంచాయతీకి త్వరలోనే రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులను అందజేస్తానని హామీ ఇచ్చారు.మరోవైపు గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సామ రాజిరెడ్డి సైతం గ్రామస్తులతో కలిసి కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సామరాజిరెడ్డిని శాలువా కప్పి సన్మానించిన సంజయ్ ఇచ్చిన మాట మేరకు ప్రోత్సాహక నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే విజయ్ నగర్ కాలనీ తోపాటు పీచుపల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులు కూడా చేపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండల బీజేపీ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం మండల అధ్యక్షులు జాలిగాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన

తానూర్, డిసెంబర్ 7 (విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని ఎల్వి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో తానూర్ ఎస్సై నవనీత్ రెడ్డి పాల్గొన్నారు, గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్ల కోడ్ అమల్లోకి ఉందని తెలిపారు, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కోడ్ ను ఉల్లంఘించకుండా చట్ట పరిధిలోనే కార్యకలాపాలు సాగించాలని సూచించారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు వారి మద్దతుదారులు ప్రభుత్వ వాహనాలు, భవనాలు లేదా ఇతర వనరులను దుర్వినియోగం చేయవద్దన్నారు, అదేవిధంగా ప్రచార ర్యాలీలు సభలు నిర్వహించే సమయంలో నిబంధనలను పాటించడంతోపాటు ఇతరుల ప్రచారానికి భంగం కలిగించకూడదని తెలిపారు, ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు కోడ్ అమల్లోకి ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు, చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

# భారత సాయుధ దళాల సేవలు అమూల్యం : ' విజ్ఞాన్ 'లో ఫ్లాగ్ డే

ఖమ్మం డిసెంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): భారత సాయుధ దళాల సేవలు, త్యాగాలు నిరుపమానమని, అమూల్యమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. డిసెంబర్ 7వ తేదీ భారత సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇల్లందులోని 'విజ్ఞాన్' విద్యాసంస్థలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ దళాల సేవలను, త్యాగాలను స్మరించుకోవడానికి దేశ ప్రజలు వారికి అండగా నిలబడాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి పతాక దినోత్సవం( ఫ్లాగ్ డే ) దోహదపడుతుందని, స్వాతంత్ర్యానంతరం వారి సంక్షేమం కోసం అప్పటి రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఒక వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని తెలియజేశారువిద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన సైనికులు, మాజీ సైనికులు,వారి కుటుంబ సంక్షేమం కోసం నిధులు సేకరించడం ఈ దినోత్సవం యొక్క ఉద్దేశ్యమని 1993లో ఏర్పాటుచేసిన 'ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ 'అనే సంస్థ ఆ లక్ష్యం కొరకు పాటుపడుతుందని తెలియజేశారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ జీవి.నరసయ్య విద్యార్థులకు' ఫ్లాగ్ డే స్టిక్కర్లు' పంపిణీ చేసి విరాళాల సేకరణ యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. దేశభద్రతకై నిరంతరం కంటిమీద కునుకు లేకుండా,అత్యంత కఠోర పరిస్థితులలో విధులు నిర్వర్తిస్తున్న త్రివిధ సాయుధ దళాల సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే కాక దేశ ప్రజలందరిదీ అని తెలియజేసి దేశం వారికి సర్వదా ఋణపడివుంటుందని " గాలి దానిని కదిలిస్తే ఈ పతాకం ఎగరదు త్యాగం చేసే ప్రతీ యోధుడి చివరి శ్వాస తో అది రెప రెపలాడుతుంది " అనే ప్రసిద్ధ సందేశం తో ఈ సమావేశాన్ని ముగించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.